ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 22 మే 2026 | సంపుటి: 22 | సంచిక: 233 | వెల: రూ.7 | పేజీలు: 12+8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

### సాంకేతికతను దేశానికి పరిచయం చేసిన రాజీవ్



2

**రాజీవ్‌కు నివాళి అర్పించిన సీఎం రేవంత్**

దేశం కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సీఎంతో పాటు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు.

**- హైదరాబాద్, మే 21 (నినాదం)**

# కార్మికులకు శుభవార్త

## కనీస వేతనాల అమలుకు నిర్ణయం

*కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.*

**హైదరాబాద్, మే 21 (నినాదం)**



- కేబినెట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం
- లబ్ధిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు
- బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు
- కేటీఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్–1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్–2లో మున్సిపాలిటీలు, జోన్–3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుంద ని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన ...మిగతా 2లో

## కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

### రైతులు పిట్టల్లా రాలుతున్నా ధాన్యం కొనరా

**ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడండి సీఎం గారు**

**23న జరిగే కేబినేట్ భేటీలో అయినా చర్చించండి**

**సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ**



**పంట కొనుగోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర ముఖ్యమంత్రి గారూ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేబినెట్ మీటింగ్‌లోనైనా కళ్లు తెరవండి అని హితవు పలికారు.**

**- హైదరాబాద్, మే 21 (నినాదం)**

రైతుల ప్రాణాలు పోతున్నా.. పంటలు కొనరా.. కొనుగోలు కేంద్రాల్లో కుప్పకూలుతున్నా కనికరించరా అని మండిపడ్డారు. ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణ మృదంగ మేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదని అన్నారు. ఇవాళ బూతులు తిడుతున్న రైతులే.. రేపు వాతలు పెడతారని హెచ్చరించారు. కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు రైతు చేతిలోనే కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకానితనంతో అన్నదాత వెన్నువిరిచారు.ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి ...మిగతా 2లో



## పుల్వామా ఉగ్రదాడి సూత్రధారి హతం

### ఆక్రమిత కాశ్మీర్ లో దుండగుల చేతిలో హతం

**న్యూఢిల్లీ, మే 21 (నినాదం):** 2019 పుల్వామా ఉగ్రదాడికి కీలక సూత్రధారిగా భావిస్తున్న హమ్జా బుర్హాన్ పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో హతమైనట్లు సమాచారం. ముజఫరాబాద్‌లో గుర్తు తెలియని ...మిగతా 2లో

## జాతీయ రహదారిపై కంటెయినర్‌లో మంటలు



### మంటల ధాటికి 8 కొత్త కార్లు బుగ్గి

**మెదక్, మే21(నినాదం):** మెదక్ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. తూప్రాన్ సమీపంలో జాతీయ రహదారి ఎన్‌హెచ్–44పై ప్రయాణిస్తున్న కంటైనర్ లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మహారాష్ట్ర వైపు నుంచి హైదరాబాద్‌కు వస్తున్నఈ కంటైనర్ లారీ ...మిగతా 2లో



## హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా గోవధ

### గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనలు కోకొల్లలు

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

**హైదరాబాద్, మే 21 (నినాదం):** తెలంగాణలో గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనకు గురవుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్‌లో గోవుల అక్రమ రవాణా, వధ జరుగుతోందని అన్నారు. చట్టాలు ఉన్నప్పటికీ కొందరు కావాలనే వాటిని ఉల్లంఘిస్తున్నారని ...మిగతా 2లో



## పాక్ లోనే పహల్గాం దాడికి పథకం

2

### ఎన్ఐఎ ఛార్జ్‌షీట్‌లో సంచలన విషయాలు

## మణుగూరు-రామగుండం రైల్వే లైన్‌కు ఆమోదం

- రూ. 5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మాణం
- మారుమూల గిరిజన పల్లెలకు పట్టనున్న మహర్దశ
- రైల్వే ప్రాజెక్టులపై అశ్వినీ వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి చర్చ

2



# సరస్వతి నమోస్తుతే..

## ప్రారంభమైన సరస్వతి అంత్య పుష్కరాలు

- విశేష పూజలతో పుష్కరాలు ప్రారంభం
- తొలిస్నానం ఆచరించిన కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి, మంత్రులు
- పుష్కర స్నానం ఆచరించిన గవర్నర్ దంపతులు



**భూపాలపల్లి ప్రతినిధి/ మహాదేవపూర్, మే 21 (నినాదం):** సరస్వతి నది అంత్య పుష్కరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో గురువారం ఉదయం 5.44 గంటలకు వేద పండితుల మంత్రోచ్చరణలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి పుష్కరాలను ఆరంభించారు. తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్ గర్ నుంచి వేలాదిగాభక్తజనం తరలివచ్చి సరస్వతి ఘాట్లోని త్రివేణి సంగమం అంతర్వాహిని సరస్వతి నదిలో పుష్కర స్నానాలు ఆచరించారు. కాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం వరకు భక్తుల రద్దీ నెలకొంది.. మొదటి రోజు భక్తుల అంతంత మాత్రమే.. తొలిరోజు ఆర్టీసీ బస్సులతోపాటు ప్రైవేట్ వాహనాల్లో వచ్చిన ...మిగతా 2లో

## మావిగన్ పేరు చెబితే మూకుమ్మడి దాడులా?

### చంద్రబాబు సీఎంగా ఉండడం ఏపీ దురదృష్టం



**ఇప్పటికే అమరావతికి రూ.47,387 కోట్లు అప్పు**

**స్కామ్‌ల కోసం రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్న బాబు**

**పెట్రో, డీజిల్ కొరతతోనూ ప్రజలకు చంద్రబాబు మోసం**

**మీడియా సమావేశంలో మండిపడ్డ వైఎస్ జగన్**

**అమరావతి,మే21(నినాదం):** చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం ఏపీ చేసుకున్న దురదృష్టమని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. ఏపీకి రాజధాని లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. మావిగన్ అంటే బాబుకు గుండె ఆగిపోయేలా ఉంది. చంద్రబాబు నిర్ణయాలతో భవిష్యత్‌లో కూడా రాజధాని లేకుండా చేస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ గురువారం ...మిగతా 2లో



## తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వాన

### ఎండల తీవ్రతతో రికార్డు ఉష్ణోగ్రతలు

### పిడుగురాళ్లలో 48.1 ముత్తారంలో 46.5 డిగ్రీలు నమోదు

2

## హైబ్రిడ్ విధానంలో టిడిపి మహానాడు

### 19 తీర్మానాలకు పొలిట్ బ్యూరో ఆమోదం

**టిడిపి అధినేత చంద్రబాబు వెల్లడి**

**అమరావతి, మే21(నినాదం):** హైబ్రిడ్ విధానంలో నిర్వహించే మహానాడును విజయవంతం చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సమావేశం ముగిసింది. మహానాడు నిర్వహణ ప్రధాన అజెండాగా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కార్యకర్తే అధినేత అనేది మహానాడులో ...మిగతా 2లో





2

**విజయ్ కేబినేట్‌లో కొత్తగా**

## 23 మందికి చోటు

### ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మంత్రి యోగం

తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే పార్టీ అధినేత విజయ్ తన కేబినెట్‌ను విస్తరించారు. కొత్తగా 23 మంది ఎమ్మెల్యేలు నేడు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. **–చెన్నై,మే21(నినాదం)**

సంపాదకీయం

రేవంత్ ఆలోచనకు తగ్గట్లుగా

# ఫ్యూచర్ సిటీ కదిలేనా

రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నరేళ్లు దాటింది. ఇక రేవంత్ రెడ్డికి ఉన్నది కేవలం రెండేళ్ల కాలం మాత్రమే. ఈ రెండేళ్లలో ఆయన అనుకున్న పనులు నెరవేరుస్తారా అన్నది అనుమానమే. ఎందుకంటే ఈ రెండున్నరేళ్లలో గట్టిగా ఒక నిర్మాణాత్మక పనికూడా చేపట్టలేదు. ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయాలేదు. ఎందుకంటే కేవలం సంక్షేమాలతో నెట్టుకు వస్తున్నారు. రేషన్ కార్డులు పెంచడం, సన్నబియ్యం ఇవ్వడం, రైతు భరోసా వేయడం వంటివన్నీ అభివృద్ధి కిందకు రావు. ఈ క్రమంలో ఆయన పెద్ద పనిని తలన పెట్టుకున్నారు. అదే ఫ్యూచర్ సిటీ. ఇప్పుడున్న హైదరాబాద్ ఇంతగా పెరగడానికి కొన్ని దశాబ్దాలు పట్టింది. మెల్లాగా ఇది అల్లుకుంటూ పోవడం వల్ల పెరిగిందే తప్ప రాత్రికి రాత్రి పెరగలేదు. చంద్రబాబు సైబరాబాద్‌కు బీజం వేసినా, ఇవాళ ఓఆర్ఆర్ వరకు నగరం విస్తరించడానికి దాదాపు రెండున్నర దశాబ్దాల కాలం పట్టింది. అందువల్ల ఒక సిటీని కట్టాలంటే అనుకున్నంత ఈజీగా అమాంతంగా కట్టలేం. అమరావతి కోసం నిధులు ఉండీ చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారు. మధ్యలో జగన్ మావిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. అమరావతి ఇప్పట్లో పూర్తి అయ్యేలా లేదు. పోలవరం కట్టడానికి దాదాపు 15 ఏళ్లు పట్టింది. నిధులు ఉండి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే ప్రణాళికా బద్దంగా ముందుకు సాగవచ్చు. కానీ ఫ్యూచర్ సిటీ కోసం రూపాయి కూడా వెచ్చించడానికి లేదు. నిధుల లేమి రాష్ట్రాన్ని పట్టి పీడిస్తోంది. అక్కడ భూములు సేకరించి ఉన్నాయి కనుక ఫ్యూచర్ సిటీ కట్టేయలేం. కొన్ని కార్యాలయాలు తరలించినా, కొందరికి భూములు కేటాయించినా ఇది సాధ్యం అయ్యే పనికాదు. దీనికి తోడు కేవలం రెండంటే రెండేళ్ల కాలం మాత్రమే ఉంది. ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, నెట్ జీరో తరహాలో రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందులో ఎలాంటి రాజీ పడొద్దనీ కూడా చెప్పారు. ఈ మేరకు ప్రపంచస్థాయి నగరాలను అధ్యయనం చేసి ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఇప్పటికే అక్కడ ఓ ఈవెంట్ నిర్వహించి, పెట్టుబడిదారులను ఆహ్వానించినా, అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎలా అడుగు వేస్తారో అధికారుకలకు కూడా అర్థం కాదు. ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు అంశాలపై ఎన్ని ఆదేశాలు జారీ చేసినా నిర్దిష్ట ప్రణాళిక మేరకు ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టుల కోసం 500 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. మౌలిక సదుపాయాల నిర్మాణం తర్వాతే భూ కేటాయింపులు జరపాలన్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకువచ్చేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను కూడా తీసుకొద్దామని, అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామన్నారు. జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమల నిర్మాణం ప్రారంభించేలా నిబంధనలు రూపొందించాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం కోసం 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, దీనికి లోగో, వెబ్‌సైట్ రూపొందించాలని ఆదేశించారు. పెట్టుబడులకు ముందుకొచ్చేవారికి ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను తీసుకురావాలని, గ్రూప్-1 స్థాయి అధికారులను నియమించాలన్నారు. ఇవన్నీ బాగానే ఉన్నా, అక్కడ మౌళిక వసతులు, ముఖ్యంగా రోడ్లు, నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సి ఉంటుంది. బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినా, అందుకు కేంద్రం త్వరగా నిధులు విడుదల చేయాల్సి ఉంది. 1500 ఎకరాల్లో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఫ్యూచర్ సిటీ దేనికి ప్రాధాన్యం అన్నది కూడా ముఖ్యమే. ఇప్పటికిప్పుడు అక్కడికి వెళ్లి ఉండలేం. అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎవ్వరు కూడా ఉండలేరు. ఇది ఓరకంగా చెప్పాలంటే త్రిశంకు స్వర్గాన్ని సృష్టించడమే అవుతుంది. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ఇటీవలే ప్రకటించారు. బహుశా ఇదే ధీమాతో మరో పదేళ్లకు దీని గురించి ప్లాన్ వేసుకున్నారా అన్నది తెలియదు. ఒకవేళ సిఎం రేవంత్ రెడ్డిని ప్రజలు మరోమారు గెలిపించక పోతే ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ ఏంటన్నది ప్రశ్నార్థకం. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఎవరు సిఎం అన్నది అప్పుడే నిర్ణయిస్తారు. ఒక్క వైఎస్ విషయంలో మాత్రమే రెండో ఆలోచన లేకుండా ఆయనను సిఎం చేశారు. అధిష్ఠానం ఎవరిని నిర్ణయిస్తే వారే ముఖ్యమంత్రి అని ప్రకటించడం కాంగ్రెస్ ఆనవాయితీ. దీనికి భిన్నంగా, వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్నారు. ఆయన చేసిన ఈ ప్రకటన కొంతమంది కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడకపోవచ్చు. అయితే తనకు తాను ఇలా ప్రకటించుకున్నా, పరిస్థితులు మన చేతుల్లో లేవు. తమిళనాడు, కేరళ, బెంగాల్ పరిస్థితులు చూశాం. వచ్చే రెండేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. కొంతమంది మంత్రులు సమాంతర వ్యవస్థలను నడుపుతున్నారన్న విమర్శ ఉంది. కాబట్టి నిర్మాణాత్మక వైఖరి అవసరం. అందుకు అనుగుణంగా కార్యాచరణ కావాలి. ప్రజల్లో ఇమేజ్ సంపాదించాలి. ఇవన్నీ చేసి, మళ్లీ అధికారంలోకి వస్తేనే ఫ్యూచర్ సిటీపై ప్రభావం ఉంటుంది. లేకుంటే ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో ఇది మనుగడలోకి రావడం ముమ్మాటికీ సాధ్యం కాకపోవచ్చు.

# దళిత జన బాంధవుడు భాగ్యరెడ్డి వర్మ

భాగ్యరెడ్డి వర్మ జయంతి

అంటరాని తనంపై ఆయన అలు పెరుగని పోరాటం చేశాడు. బాబా సాహెబ్ అంబేద్కర్ తో కలసి ఉద్యమాల్లో పాల్గొన్నాడు. జాతిపిత మహాత్మునిచే గౌరవింప బడినాడు. తాను నమ్మిన సత్యాలను అందరికీ తెలిపి సమాజంలో చైతన్యం తేవడానికి నిస్వార్థసేవ చేశాడు. దళిత స్త్రీల స్థాయిని దిగజార్చి, దేవాలయాల్లో దేవతలకు అంకితమైన అవివాహిత మహిళలు దేవదాసీలుగా, జోగినులుగా, పార్వతు లుగా, జీవితాలను అంకితం చేసే జోగినీ వ్యవస్థ రద్దు, బాల్య వివాహాల వ్యతిరేకత, దళితులలో విద్యా వ్యాప్తి, అసమానత లేని సమాజం కోసం అవిశ్రాంత కృషి చేశాడు. మేము పంచములం కాదు.. ఈ దేశ మూల వాసులం.. ఆది హిందు వులం..' అని గర్వంగా చాటాడు. అంటరాని వారుగా దూరంగా ఉంచ బడిన వారిని "ఆది హిందువులు"గా భారత దేశంలో తొట్టతొలుత నివసించిన సంతతిగా ఆయన నొక్కి చెప్పాడు. నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యంలో దళితో ద్యమానికి బాటలు వేసిన ఆ మహానేతనే భాగ్యరెడ్డి వర్మ. హరిజన పదం తెలంగా ణ ప్రాంతంలో వ్యాప్తిలో లేని కాలంలో ఆది హిందువు లుగా, ఆది ఆంధ్రులుగా, ఆది భారతీయులుగా నిమ్నవర్గ ప్రజలు తమను తాము ప్రకటించు కోవాలని కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు, మాడపాటి హనుమంతరావుల సహకారంతో భాగ్యరెడ్డి వర్మ ప్రచారం చేశాడు. భాగ్యరెడ్డి వర్మ సేవలు హైదరాబాద్ సంస్థానానికే పరిమితం కాక, తెలుగు నేలపై పలు ప్రాంతాలకూ విస్తరించాడు. లక్నో, అలహాబాద్, కలకత్తా తదితర ప్రాంతాల్లో జరిగిన దళిత చైతన్య మహాసభలకు ముఖ్య అతిధిగా హాజరయ్యాడు.

దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ (మే 22, 1888 – ఫిబ్రవరి 18, 1939) సంఘ సంస్క ర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు. హైదరాబాదు సంస్థా నంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్ర మండలి, మన్య సంఘం, సంఘ సంస్కార నాటక మండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరా బాదు ప్రాంతంలో సంఘ సంస్కర ణలకై కృషి చేశాడు.

మాదరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు 1888 సంవత్సరం, మే 22వ తేదీన జన్మించిన భాగ య్యకు,1888 నవంబరులో వారి కుటుంబ గురువు భాగయ్యకు బదులు భాగ్యరెడ్డి అని నామ కరణం చేశాడు. ఆయన కుల శైవమత గురువు బోధనలు చేసేవారు.



ఆర్యులు హిందూ దేశానికి వలస రాకముందు, అస్పృశ్యులుగా సమాజంచే ముద్ర వేయబడిన ఆది హిందువులే పాలకులని గురువు వాదం. "రెడ్డి" అన్నది పాలకుడనే అర్థం గల "రేడు" అనే పదం నుంచి ఉద్భవించిందనీ, అందుచేతనే మాదిరి వెంకయ్యగారి భాగ్యయ్యకు రెడ్డిని జత చేశానని ఆయన చెప్పారు. ఆ తర్వాత 1913లో మాదిరి భాగ్యరెడ్డి హిందూ సమాజానికి చేసిన అపూర్వ సేవలకు గుర్తింపుగా ఆర్య సమాజ్ "వర్మ" అనే బిరుదు ప్రదానం చేశారు. ఆనాటి నుండి బాగయ్య భాగ్యరెడ్డిగా మారి, మాదిరి భాగ్యరెడ్డి వర్మగా, ఎం.వి. భాగ్యరెడ్డి వర్మగా ప్రసిద్ధికెక్కాడు. 1913లో 'ఆర్య సమాజ్' ఆయన సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా 'వర్మ' అన్న బిరుదును ప్రధానం చేశారు. దాంతో ఆయన భాగ్యరెడ్డి వర్మగా గుర్తింపు పొందాడు.

భాగ్యరెడ్డి 1906లో షెడ్యూల్డు కులాల బాల బాలికల విద్య కోసం హైదరాబాదు లోని ఈసామియా బజారులో జగన్మిత్ర మండలిని స్థాపించాడు. హరిజనులలో విద్యావశ్యకతను గుర్తించి 1910లో జగన్మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదటి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించాడు.

భాగ్యరెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్య సంఘాన్ని ఏర్పాటు చేసి, జగన్మిత్ర మండలి కార్యకలాపాలు మన్య సంఘం ద్వారా కొన సాగించాడు. మన్య సంఘం అంటరాని కులాల ప్రజల్లో చైతన్యం తీసుకు రావటానికి ప్రయత్నించింది. కొంతమంది ఉన్నత కులాల హిందువులు కూడా ఈ భజన మండళ్లను ప్రోత్సహించారు. మన్య సంఘం ఆధ్వర్యంలో ఈ భజన మండళ్లు రీడింగ్ రూములు ఏర్పరచి అందులో ఆంధ్రప్రత్రిక, దీనబంధు మొదలైన పత్రికలను అందుబాటులో ఉంచాయి.

ప్రదానంగా దళిత మహిళను, ఆ తర్వాత వెనకబడిన తరగతులకు చెందిన యువతులను ప్రత్యేకంగా దేవునికి అంకితమిచ్చే కార్యక్రమాలు నైజాం రాజ్యం లోని తెలంగాణ, మరట్వాడా, కన్నడ ప్రాంతాల్లో పురోహితులనబడే జంగాలు నిర్వహించేవారు. ఈ దురాచారాన్ని రూపుమాపడానికి భాగ్యరెడ్డి వర్మ దూరదృష్టితో కార్యాచరణ చేపట్టాడు. ఆయన కృషివల్ల నిజాం దేవదాసి వ్యవస్థను నిర్మూలించాడు.

1917లో బెజవాడలో జరిగిన తొలి పంచమ మహా సభకు భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షత వహించాడు. ఈ మహాసభలో ఆయన ప్రసంగానికి ప్రభావితులైన నిర్వాహకులు "ఆంధ్రదేశ తొలి ఆది ఆంధ్ర మహాసభ"గా పేరు మార్చారు. తర్వాత 1919లో బందరులో, 1921లో ఏలూరు, భీమవరం, 1925లో అనంతపూర్, 1933లో నాగపూర్, 1938లో కాకినాడ తదితర చోట్ల జరిగిన ఆది ఆంధ్ర మహాసభలకు అధ్యక్షత వహించాడు. 1917లో విజయవాడలో ఆంధ్ర పంచమ మహాజన సభలో, భాగ్యరెడ్డి వర్మ, ఏ హిందూ పురాణేతిహాసాల్లోనూ పంచము లనే పదం లేదని, ఈ ప్రాంతానికి మొట్ట మొదటి నుండి స్థానికులైన ప్రజలు పంచములే కాబట్టి, ఆది ఆంధ్రులనే వ్యవహారం సరైనదని తీర్మానించాడు. 1917 నుండి 1938 వరకు ఆది ఆంధ్ర మహా సభలు దాదాపు ప్రతి ఏటా జరిగాయి. అంటరాని వారిని ఆది హిందువులుగా పిలవాలని డిమాండు చేశారు. ఈ ఆది ఆంధ్ర మహాజన సభల ప్రభావంతో 1931 జనాభా లెక్కలలో మాల, మాదిగ, ధేర్, చమర్ లాంటి వారికి నిజాం ప్రభుత్వం ఆది హిందువులుగా పేర్కొన్నది.
1933 కల్లా ఆది – హిందూ సోషల్ సర్వీసు లీగు ఆధ్వర్యంలో 26 పాఠశాలలు ప్రారంభ మయ్యాయి. వీటిలో దాదాపు 2600 మంది విద్యార్థులకు చదువు చెప్పేవారు.

భాగ్యరెడ్డి వర్మకు హిందూమతంపై విశ్వాసం లేక మొదట్లో ఆర్య సమాజం, బ్రహ్మసమాజం బోధనలను పాటించేవాడు. తర్వాత బౌద్ధం పట్ల ఆకర్షితు డయ్యాడు. గౌతమ బుద్ధుడు ప్రవచించిన సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ మొదలైన అంశాల పట్ల ఆకర్షితుడయ్యాడు. 1913 నుండి ప్రతి వైశాఖ పూర్ణిమ రోజున బుద్ధ జయంతిని జరుపు కొనే వాడు. తన ఏకైక కుమారునికి గౌతమ్ అని పేరు పెట్టుకున్నాడు.

1917 డిసెంబర్ 15వ తేదీన కలకత్తాలో మహాత్మా గాంధీ పాల్గొన్న "అఖిల భారత హిందూ సంస్కరణ మహాసభ"లో భాగ్యరెడ్డి వర్మ కూడా పాల్గొని, అనర్గళంగా, అర్థవంతంగా, ఆలోచనాత్మకంగా చేసిన ప్రసంగం గాంధీజీని సైతం ఆకర్షించింది. మరునాట కలకత్తాలో మహాత్మా గాంధీ అధ్యక్షతన మరో సమావేశంలో పాల్గొనడానికి భాగ్య రెడ్డిని ఆహ్వానించి, వేదిక మీదకు తీసుకు రావడానికి తన ప్రైవేట్ కార్యదర్శిని పంపి, భాగ్యరెడ్డిని, గాంధీజీ తన ప్రక్కన కూర్చో బెట్టు కోవడాన్ని బట్టి ఆయన పట్ల గాంధీకి ఎంత గౌరవమో స్పష్ట మోతున్నది. భాగ్యరెడ్డి వర్మ దళితుల నుద్దేశించి...'దళితులే ఈ దేశపు మూల వాసులు. అవిద్య, అజ్ఞానం వల్ల మాత్రమే దళితులు వెనకబడి ఉన్నారు" అని ఆయన బోధించే వారట. దక్కన్‌లో భాగ్యరెడ్డి వర్మ నిర్మించిన ఆదిజన ఉద్యమం దేశవ్యాపితంగా నడిచిన ఆదిజన మూలవాసీ ఉద్యమానికి అనుసంధాన కర్తగా పనిచేసింది. భాగ్యరెడ్డి వర్మ స్థాపించిన భాగ్య నగర్ అనే పత్రికలో సాహిత్యంలో తొలిసారిగా తాను రాసిన నవల వెట్టి మాదిగ సాహిత్యాన్ని తానే తొలిసారి ప్రచురించాడు.

అస్పృశ్యతా నివారణకు భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషికి, గుర్తింపుగా హైదరాబాద్‌లోని ఇసామియా బజార్ ప్రధాన రోడ్‌కు 'భాగ్యరెడ్డి వర్మ మార్గ్' అని నగర పాలక సంస్థ దేశ స్వాతంత్ర్యాని కంటే ముందే నామకరణం చేయడం విశేషం. భాగ్య రెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 18న క్షయ వ్యాధితో హైదరా బాదులో మరణించాడు.

**– రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# భగభగలాడుతున్న ఎండలు.. బెంబేలెత్తుతున్న ప్రజలు

## వడదెబ్బలతో ప్రాణాలు కోల్పోతున్న జనాలు.. అప్రమత్తతే రక్షణ

రాష్ట్రవ్యాప్తంగా ఎండలు భగ్గుమంటున్నాయి. పలుచోట్ల ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌ను దాటిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9 గంటల నుంచే సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. రోడ్లన్నీ అగ్నిగుండాల్లా మారిపోయాయి. ఈ మండుటెండల కారణంగా వడదెబ్బలు, డీహైడ్రేషన్, అలసట, తలనొప్పి వంటి సమస్యలు పెరుగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వడదెబ్బలతో మరణాలు నమోదవుతున్నాయి. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామానికి చెందిన 35 ఏళ్ల శ్రీనివాస్ వడదెబ్బతో మృతి చెందడం ప్రజలను కలచివేసింది.
గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి ఎండల తీవ్రత అధికమవుతుండటంతో చిన్నపిల్లలు, వృద్ధులు, కూలీలు, రైతులు, రోడ్లపై పనిచేసే కార్మికులు అత్యంత ప్రమాదంలో ఉన్నారు. మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లడం అంటే ప్రాణాలతో ఆటలాడటమేనని వైద్యులు హెచ్చరిస్తున్నారు.



**ఎందుకు పెరుగుతున్నాయి ఎండలు?**
పర్యావరణ కాలుష్యం, అడవుల నరికివేత, వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాంక్రీట్ నిర్మాణాలు, వాహనాల కాలుష్యం కారణంగా ఉష్ణోగ్రతలు ఏటా పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. భూమి వేడెక్కుతున్న కొద్దీ వేసవులు మరింత ప్రమాదకరంగా మారుతున్నాయి. గ్రామాల్లో చెట్లు తగ్గిపోవడం, పట్టణాల్లో సిమెంట్ అడవులు పెరగడం వల్ల వేడి మరింత ఎక్కువగా అనిపిస్తోంది.

**వడదెబ్బ అంటే ఏమిటి?**
శరీర ఉష్ణోగ్రత ఒక్కసారిగా పెరిగి, శరీరం చల్లబడే సామర్థ్యం కోల్పోయినప్పుడు వడదెబ్బ తగులుతుంది. సరైన సమయంలో చికిత్స అందకపోతే ప్రాణాపాయం సంభవిస్తుంది.

**వడదెబ్బ లక్షణాలు**

తీవ్ర దాహం, తలనొప్పి, తల తిరగడం
వాంతులు, శరీరం వేడిగా మారడం
చెమట ఆగిపోవడం, గుండె వేగంగా కొట్టుకోవడం, స్పృహ కోల్పోవడం
ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలి.

**తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు**

ఎక్కువగా నీళ్లు తాగాలి.
దాహం లేకపోయినా తరచూ నీళ్లు తాగాలి. నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీరు, ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవడం మంచిది. మధ్యాహ్నం బయటకు వెళ్లొద్దు
ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయట తిరగకుండా జాగ్రత్త పడాలి. తేలికపాటి దుస్తులు ధరించాలి. తెలుపు లేదా లేత రంగుల పలుచటి పత్తి దుస్తులు ధరించడం వల్ల వేడి ప్రభావం తగ్గుతుంది. తలకు రక్షణ అవసరం
గొడుగు, టోపీ, తువాలు వంటివి ఉపయోగించి తలకు రక్షణ కల్పించాలి. వేడి ఆహారాలకంటే ద్రవ పదార్థాలు మంచివి
పండ్లరసాలు, పుచ్చకాయ, దోసకాయ, మజ్జిగ వంటి చల్లని పదార్థాలు తీసుకోవాలి.
పిల్లలు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ
వారికి త్వరగా డీహైడ్రేషన్ వచ్చే ప్రమాదం ఉంటుంది. కాబట్టి తరచూ నీళ్లు ఇవ్వాలి.

**ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు**

గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి
కూలీల పనివేళల్లో మార్పులు చేయాలి
ఆసుపత్రుల్లో ప్రత్యేక హీట్ స్ట్రోక్ వార్డులు ఏర్పాటు చేయాలి
ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
పాఠశాలల సమయాల్లో మార్పులు చేయాలి.
ప్రజలే జాగ్రత్త పడాలి
వాతావరణ మార్పులతో భవిష్యత్తులో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. చిన్న నిర్లక్ష్యం ప్రాణాలను బలితీసుకుంటోంది. కాబట్టి "ఎండను తక్కువ అంచనా వేయొద్దు.. ఆరోగ్యాన్ని కాపాడుకోండి" అనే నినాదంతో ప్రజలు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



**ఉక్కల్కర్ రాజేందర్ నాథ్**
**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9440287170.**

ఆఫ్రికాలో తీవ్రం

# అవుతున్న ఎబోలా

## ముందు జాగ్రత్తలు ప్రకటించిన కేంద్రం



**న్యూఢిల్లీ,మే21(నినాదం):** ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఆరోగ్య కార్యదర్శి అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆరోగ్య కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశంలో ఎబోలా వైరస్ నివారణకు అవసరమైన ముందుజాగ్రత్తలు, ఆరోగ్య సన్నాహాలు, అత్యవసర స్పందన చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం భారతదేశంలో ఎలాంటి ఎబోలా కేసులు నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఆఫ్రికా దేశాల్లో వైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో కేంద్రం అప్రమత్త చర్యలు ప్రారంభించింది. దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఓడరేవుల్లో నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల స్క్రీనింగ్, అనుమానితులను క్వారంటైన్‌లో ఉంచడం, ప్రత్యేక పరీక్షా సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై రాష్ట్రాలకు వివరణాత్మక మార్గదర్శకాలు పంపింది. అదేవిధంగా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించింది. గతంలో అంటువ్యాధుల సమయంలో అమలు చేసిన విధానాలను మళ్లీ కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ప్రస్తుతం ఆఫ్రికా దేశమైన డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఎబోలా తీవ్రస్థాయిలో వ్యాపిస్తోంది. అక్కడ అనేక కేసులు నమోదయ్యాయి. కాంగోతో పాటు ఉగాండా, కెన్యా వంటి పొరుగు దేశాలకు కూడా వైరస్ వ్యాపించినట్లు సమాచారం. వందలాది మంది అనుమానిత లక్షణాలతో వైద్య పర్యవేక్షణలో ఉన్నారు.

విదేశీ పర్యటన ముగించుకున్న

# ఢిల్లీకి ప్రధాని మోడీ

## విదేశీ ప్రతినిధులకు విలువైన కానుకలు అందచేత



**న్యూఢిల్లీ,మే21 (నినాదం):** ప్రధాని నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనను ముగించుకుని గురువారం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనల నేపథ్యంలో మోదీ ఆయా దేశాల నేతలకు భారత సంస్కృతి ఉట్టిపడేలా పలు కానుకలు అందజేశారు. ఇటలీ అధ్యక్షుడికి పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాటల సీడీలు కలిగిన మార్బుల్ ఇన్‌లే వర్క్ బాక్స్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అస్సాంలో ఫేమస్ అయిన ముగా సిల్క్ శాలువాను బహుకరించారు. తెల్లని పాలరాయితో తయారుచేసిన ఈ బాక్స్‌పై లాపిస్ లాజులి, టర్కోయిస్, మాలకైట్, పగడం వంటి రాళ్లను అలంకరించారు. ఈ పె÷-టటె లోపల భారత శాస్త్రీయ సంగీతంలోని ప్రముఖులైన పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాడిన పాటల సీడీలు ఉన్నాయి. ఇక, మెలోనీకి.. అస్సాంలో 'గో÷-డలెన్ సిల్క్'గా గుర్తింపుపొందిన ముగా సిల్క్ శాలువాను బహుమతిగా ఇచ్చారు. మణిపుర్‌కు చెందిన శిరుయ్ లిలీ సిల్క్ స్కార్ఫ్‌ను కూడా గిఫ్ట్‌గా ఇచ్చారు. నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌కి చేపల ఆకృతితో ఉన్న మధుబని పెయింటింగ్‌ను బహుమతిగా ప్రధాని మోదీ అందజేశారు. ఈ మధుబని పెయింటింగ్ అత్యంత ప్రాచీనమైనది. ఈ పెయింటింగ్ భౌగోళిక గుర్తింపు పొందింది. జానపద కళను ప్రతిబింబించే ఈ పెయింటింగ్‌లు.. భారత్, నేపాల్‌లోని మిథిలా ప్రాంతంలో ఉంటాయి. పండగలు, వివాహాలు, ఆచార వ్యవహారాలు తదితర శుభకార్యాలకు సూచికగా ఈ పెయింటింగ్స్ వేస్తారు. ఈ మధుబని పెయింటింగ్స్‌కు సంబంధించిన మూలాలు భారతీయ పురాణాలు, జానపద కథల్లో ఉన్నాయి. పువ్వులు, పక్షులు, చెట్లు, చేపల వంటి ఆకృతుల ద్వారా దేవతలు, ప్రకృతితోపాటు రోజువారీ జీవిత దృశ్యాల ఈ పెయింటింగ్స్‌లో కనిపిస్తాయి. నెదర్లాండ్స్ ప్రధానికి ఈ కానుక ఇవ్వడం ద్వారా భారతీయ సంస్కృతి, ముఖ్యంగా మిథిలా కళారూపాన్ని పరిచయం చేసినట్లు అయిందనే చర్చ సాగుతోంది.

భద్రతా మండలిలో

# మరోమారు పాక్ దుర్నీతి

## గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి
## నరమేథం చేసే పాక్‌కు మాట్లాడే హక్కులేదని విమర్శలు

**న్యూఢిల్లీ,మే21 (నినాదం):** అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు మళ్లీ భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో భారత్‌పై నిందలు మోపేందుకు పాక్ ప్రయత్నించింది. అయితే, భారత్ వీటిని గట్టిగా తిప్పికొట్టింది. అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. సాయుధ ఘర్షణల్లో పౌరులకు రక్షణ కల్పించే అంశంపై ఐరాసలో బహిరంగ చర్చ జరిగింది. ఈ సందర్భం గా పాక్ ప్రతినిధి జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీన్ని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ గట్టిగా తిప్పికొట్టారు. నరమేధ చర్యలకు పాల్పడే దేశం.. భారత అంతర్గత విషయాల గురించి ప్రస్తావించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది ఆరంభంలో అఫ్గానిస్థాన్ పై పాక్ జరిపిన దాడుల గురించి హరీష్ ప్రస్తావించారు. పవిత్ర రంజాన్ మాసంలో కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై జరిగిన దాడిని ప్రపంచం ఇంకా మరిచిపోలేదన్నారు. ఈ అమానుషమైన హింసాకాండలో 269 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 122 మంది గాయపడినట్లు తెలిపారు. 'చీకట్లో అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకుంటూ.. అంతర్జాతీయ చట్టాల గురించి మాట్లాడటం పాక్ కపటత్వానికి నిదర్శనం' అని విమర్శించారు. తన సొంత ప్రజల పైనే బాంబులు వేస్తూ, జాతి నిర్మూలనకు పాల్పడే దేశం ఇలాంటి దురాక్రమణ చర్యలకు పాల్పడటంలో పెద్ద ఆశ్చర్యం కలిగించే విషయం కాదన్నారు.

# సరస్వతీ మాత కి జై..

## (మే 21 నుండి కాళేశ్వరంలో సరస్వతి అంత్య పుష్కరాల ప్రారంభం సందర్భంగా)

పవిత్ర త్రివేణి సంగమ క్షేత్రం కాళేశ్వరం
సరస్వతీ అంత్య పుష్కర స్నానం పరమ పవిత్రం
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత
ప్రథమం సరస్వతీ అంత్య పుష్కరం.
ఆధ్యాత్మిక జీవన శైలితో తగిన మోక్షం.
వెల్లువెత్తుతున్న భక్తి పారవశ్యం.
చిన్న పెద్ద కుటుంబాలతో
కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వద్దకు పయనం.
దక్షిణ కాశీ గా పేరు గాంచిన కాళేశ్వరంకి
వివిధ రాష్ట్రాల భక్తులతో పోటెత్తితున్న జనం.
ప్రయాగ్ రాజ్ ల ముస్తాబు అయిన కాళేశ్వరం.
జ్ఞానానికి సంస్కృతికి విద్య కు
ప్రతి రూపం సరస్వతీ పుష్కరం.
వేద కాలం నుండి సరస్వతి నదికి
గల గౌరవం అపారం.
ఋగ్వేదం లో సప్తమీ సింధూ మాతగా నామ కరణం
గోదావరి ప్రాణహిత అంతర్వాహినిగా
సరస్వతీ నదుల సంగమం
సరస్వతీ అంటేనే కనపడని చైతన్య ప్రవాహం
కంచి కామ కోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతీ
స్వామీజీ చే తొలి పుష్కర స్నానం ప్రారంభం
ప్రతి పన్నెండు ఏళ్ల కో సారి ఆగమనం
సరస్వతీ నది భూమి మీద కనిపించని
అదృశ్య ప్రవాహం
దక్షణ భారత్ దేశంలో
సరస్వతీ పుష్కరముతో కాళేశ్వరం ప్రసిద్ధం.
గంగా హారతి,వేద పారాయణాలు,
భజన కార్యక్రమాలు,స్నాన తర్పణ పూజలు,
పిండ ప్రదానాలచే జన ప్రవాహం
పుష్కర స్నానం శరీర శుద్ధి ఆత్మ శుద్ధితో మమేకం.
చీమల బారుల్లా కదులు తున్న భక్త జనం.
ఎండ వేడిమిని లెక్క చేయని వైనం
సరస్వతీ మాత కి జై కొడదాం
అంత్య పుష్కరాలను విజయ వంతం చేద్దాం



**–కామిడి సతీష్ రెడ్డి**
**జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా 9848445134**

ఇరాన్‌తో

# తలగొక్కున్న అమెరికా

## భారీగా పెరిగిన సైనిక వ్యయం
## సుమారు రూ.2.4 లక్షల కోట్లు చేరినట్లు అంచనా

**వాషింగ్టన్:** ఇరాన్‌పై యుద్ధంతో అమెరికాకు భారీ నష్టం వాటిల్లిందని యుఎస్ కాంగ్రెస్ రీసెర్చ్ సర్వీస్ (సిఆర్ఎస్ ) ఒక నివేదికలో తెలిపింది. ఈ నష్టాల కారణంగా పెంటగాన్ అంచనా వేసిన సైనిక కార్యాచరణ వ్యయం భారీగా పెరిగి 29 బిలియన్ డాలర్లకు అంటే సుమారు రూ. 2. 4 లక్షల కోట్లు చేరినట్లు తెలిపారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్ పై దాడులకు దిగిన సంగతి తెలిసిందే. ఈ యుద్ధంలో అమెరికాకు చెందిన సుమారు 42 అత్యాధునిక యుద్ధ విమానాలు, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు పూర్తిగా ధ్వంసమవ్వడమో లేదా తీవ్రంగా దెబ్బతినడమో జరిగిందని ఈ నివేదిక పేర్కొంది. వర్గీకరణ, కొనసాగుతున్న పోరాట కార్యకలాపాలు, బాధ్యతను గుర్తించడం వంటి పలు కారణాల వల్ల దెబ్బతిన్న లేదా ధ్వంసమైన విమానాల సంఖ్య సవరణకు లోబడి ఉండవచ్చని సిఆర్ ఎస్ తెలిపింది. ధ్వంసమైన లేదా దెబ్బతిన్న వాయుసేన ఆస్తులలో అత్యధికంగా 24 ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు, ఒక ఎంక్యూ-4సి ట్రిటాన్ డ్రోన్ ఉన్నాయి. వీటితో పాటు నాలుగు ఎఫ్-15ఇ స్ట్రైక్ ఈగిల్ ÷టైర్ జెట్లు, ఒక అత్యాధునిక ఎఫ్-35ఎ లైట్నింగ్ ఎఎ స్టీల్త్ ÷టైర్ జెట్, ఒక ఎ-10 థండర్‌బోల్ట్ గ్రౌండ్-అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్ కూడా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. శత్రువుల దాడిలో ఏడు కెసి-135 స్ట్రాటోట్యాంకర్ రీఫ్యూయలింగ్ విమానాలు, ఒక ఇ-3 సెంట్రీ అవాక్స్ (ఎడబ్ల్యుఎసిఎస్ ), నిఘా విమానం,



రెండు ప్రత్యేక ఆపరేషన్ల విమానాలు, ఒక హెచ్‌హెచ్-60డబ్ల్యూ రెస్క్యూ హెలికాప్టర్ దెబ్బతిన్నట్లు నివేదిక స్పష్టం చేసింది. యుఎస్ కాంగ్రెస్, కమిటీలకు విధానపరమైన, చట్టపరమైన విశ్లేషణను అందించే సిఆర్ ఎస్, రక్షణ శాఖ, యుఎస్ సెంట్రల్ కమాండ్ వార్తా నివేదికలు, ప్రకటనలను పరిశీలించడం ద్వారా ఈ నష్టాలను అంచనా వేసింది. అమెరికా రక్షణ శాఖ ఇప్పటివరకు అధికారికంగా నష్టాల పూర్తి వివరాలను వెల్లడించనప్పటికీ, దెబ్బతిన్న యుద్ధ పరికరాల మరమ్మతులు, పునరుద్ధరణ ఖర్చులు ఊహించిన దానికంటే విపరీతంగా పెరిగాయని పెంటగాన్ తాత్కాలిక కాంప్ట్రోలర్ జూల్స్ డబ్ల్యు హర్స్ట్ ఎఎ ప్రతినిధుల సభలో అంగీకరించిన సంగతి తెలిసిందే.

# మజ్జిగలో ఈ పొడి వేసుకుని తాగారంటే..!

మీరు ఎక్కడికి వెళ్తే నేను అక్కడికి వస్తా అంటున్న ఎండలు. రోజు రోజుకు ఎండ పేలిపోతోంది. జనాలు వామ్మో బాబోయ్ మేము తట్టుకోలేకపోతున్నాం అంటూ అడుగు కూడా పెట్టలేకపోతున్నారు. చాలా మంది చల్లగా ఉండే మజ్జిగను తాగుతారు. అయితే, దీనిలో ఈ పొడిని వేసుకుని తాగితే కొన్ని అనారోగ్య సమస్యలు తగ్గుతాయి.

సమ్మర్లో తాగాల్సిన పానీయాల్లో మజ్జిగ కూడా ఒకటి. ఎందుకంటే, ఇది తాగిన తరవాత చల్లగా మారుతుంది. దీనిని ఒక గ్లాసు మజ్జిగా తాగితే చాలా మంచిదని అంటున్నారు. అయితే, డయాబెటిస్ రోగులకు ఇంకా చాలా బెటర్. ఒక గ్లాస్ చాలు ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చని చెబుతున్నారు. ఒత్తిడి వలన డయాబెటిస్ చాలా మందికి వస్తోంది.

ఈ మజ్జిగ నేచురల్ ప్రోబయోటిక్ డ్రింక్. ఇంకా దీనిలో కేలరీలు, కొవ్వు ఉంటాయి. అందు వలన డయాబెటిస్ తో ఇబ్బంది పడేవారు దీనిని తప్పక తాగాలి. అయితే మీరు దీనిలో ఒత్తి మజ్జిగ తాగడం కంటే దీనిలో ఒక టేబుల్ స్పూన్ జీలకర్ర పొడి వేసి తీసుకుంటే ఎంతో మంచిది. జీలకర్ర మసాలా దినుసు కాబట్టి అనారోగ్య సమస్యలను కూడా తరిమికొట్టగలదు





ఇంకా జీలకర్రలో ప్రోటీన్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, జీలకర్రలో యాంటీఆక్సిడెంట్లు గుణాలు బ్లడ్ లో షుగర్ లెవెల్స్ తగ్గిస్తాయని అంటున్నారు. షుగర్ వ్యాధి కంట్రోల్ చేయడం చాలా కష్టం అయితే, ఈ సమయంలో మజ్జిగ సూపర్ మెడిసిన్ లా పనిచేస్తుంది.

అయితే, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు ఎక్కువగా తాగండి. ఇది ఫుల్లగా ఉంటుంది కాబట్టి, వైద్యున్ని సంప్రదించి తాగాలి.

# వెనుకటి రకం ముళ్ల వంకాయలతో ఇలా కూర చేస్తే..

పల్లెటూర్లలో ఇప్పుడు చెప్పబోయే ఈ కూర అందరికీ తెలుసు. పట్టణం వాళ్ళకి వీటి గురించి సరైన అవగాహన ఉండదు. ఇంకా ఈ వెనుకటి రకం ముళ్ల వంకాయలతో ఇలా కూర చేస్తే ఎవరూ కూడా వదలరు అంత రుచిగా ఉంటుంది.

ఈ వంకాయలు చాలా చిన్నగా, గింజలు కూడా తక్కువగా ఉంటాయి. వీటితో కూర చేసి తింటే ఏ నాన్ వెజ్ కూరలు కూడా సరిపోవు.

కొద్దిగా కారం, మసాలాలు వేసి చేస్తే ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా ఇది చాలా టేస్టీగా ఉంటుంది ఇక వేడి వేడి అన్నంలో కొద్దిగా నెయ్యి వేసుకుని తింటే ఆ కూర మజానే వేరు. ఒక్కసారి తింటే ఆ రుచిని మరిచిపోలేరు. మరి, అస్సలు ఆలస్యం చేయకుండా దీనికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం గురించి ఇక్కడ చదివి తెలుసుకుందాం..

ముళ్ల వంకాయల కూర తయారీకి కావలసిన పదర్థాలు: పావు కిలో ముళ్ల వంకాయలు, నాలుగు ఉల్లిపాయలు , రెండు టమాటాలు , మూడు పచ్చిమిర్చి , ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ , ఒక టేబుల్ స్పూన్ కారం, ఒక టేబుల్ స్పూన్ ధనియాల పొడి, రుచికి సరిపడా ఉప్పు , మూడు టేబుల్ స్పూన్స్ నూనె, నాలుగు కరివేపాకు ఆకులు, కొత్తిమీరను తీసుకోవాలి.

ముళ్ల వంకాయల కూర తయారీ విధానం: ముందుగా వంకాయలను తీసుకుని వాటిని



బాగా కడిగి రెండు భాగాలుగా చీల్చాలి. ఆ తరవాత పాన్ లో ఆయిల్ వేసి కట్ చేసిన ఉల్లిపాయలు, నాలుగు పచ్చిమిర్చి వేసి బాగా వేయించాలి. ఇంకా ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే దాకా స్టవ్ మీదే ఉంచాలి. రెండు టమాటాలు, కొద్దిగా కారం, మసాలా పొడి వేసి బాగా ఉడికించాలి. ఆ తర్వాతవంకాయలను వేసి మగ్గనిచ్చి దించేయాలి.

# విరిగిన ఎముకలకు ఈ పచ్చడి ఓ అమృతం..



**తింటే లేవలేనోళ్ళు కూడా లేచి పరుగులు పెడతారు . ఈపచ్చడి తింటే విరిగిన ఎముకలను కూడా అతుక్కుంటాయి ఇంకా లేవలేనోళ్ళు కూడా లేచి పరుగులు పెడతారు. ;పాత రోజుల్లో ఈ కాడలు తెచ్చుకుని మరి దీనిని బాగా తినేవాళ్ల దీనిలో అన్ని ఔషధ గుణాలు ఉన్నాయి. మరి, ఇంకెందుకు లేట్, దీనికి కావాల్సిన పదర్థాలు, తయారీ విధానం గురించి ఇక్కడ తెలుసుకుందాం.**

**కావాల్సిన పదార్థాలు:**
ఒక కప్పు నల్లేరు కాడలు, పచ్చిమిర్చి, నాలుగు వెల్లుల్లి రెబ్బలు, ఒక ఉల్లిపాయలు, చిన్న నిమ్మకాయంత చింతపండు, ఒక టేబుల్ స్పూన్ కారం, మూడు టేబుల్ స్పూన్స్ నూనె, రుచికి తగినంత ఉప్పు, అర టేబుల్ స్పూన్ ఆవాలు , అర టేబుల్ స్పూన్ మినప్పప్పు, నాలుగు ఎండు మిర్చి, కరివేపాకులు తీసుకోవాలి.

**ముందుగా నల్లేరును కడిగి సిద్ధం చేసుకోవాలి:**
ముఖ్యంగా, నల్లేరు కాడలను బాగా బాగా శుభ్రపరచుకోవాలి. అలాగే, తీగలలు లాగా ఉంటాయి వీటిని తీసుకుని కడిగి చిన్న ముక్కలుగా చేసుకుని దాని మీద ఉన్న పీచు తీసేసి కట్ చేసుకోవాలి. ఆ తరవాత వీటిని ఇంకో పాన్ లో బాగా వేయించుకోవాలి గట్టిగా ఉంటాయి కాబట్టి ఇలా మగ్గించుకోవాలి

పచ్చి మిర్చి, టమాటాలతో చేస్తే ఎలా ఉంటాదో అలాంటి టేస్ట్ ఉంటుంది. వీటిని బాగా మగ్గించుకుని రోటిలో బాగా నూరుకోవాలి. గ్యాస్ వెలిగించి పాన్‌లో నూనె వేసి దానిలో పచ్చిమిర్చి, రెండు వెల్లుల్లి వేసి బాగా వేయించాలి. ఆ తరువాత నల్లేరు కాడలను వేసి 10 మెత్తగా అయ్యేవరకు బాగా వేయించి రోటిలో దంచుకోవడమే .



# ఏఐ లేఆఫ్స్ వేళ మీ కెరీర్‌ను కాపాడుకోవడానికి ఈ ఒక్కటి చాలు!

గ్లోబల్ టెక్ దిగ్గజాలు మరోసారి లేఆఫ్స్ బాట పట్టాయి. ఈసారి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) కారణంగా ఉద్యోగాల కోత మొదలవ్వడంతో భారతీయ ఐటీ హబ్‌లలో ఆందోళన నెలకొంది. మల్టీ నేషనల్ కంపెనీలు కొత్త నియామకాలను నిలిపివేస్తుండగా, దేశీయ సంస్థలు కూడా కొత్త జాబ్ ఆఫర్లను తాత్కాలికంగా హోల్డ్‌లో పెడుతున్నాయి. ఈ మారుతున్న పరిస్థితుల్లో ఐటీ నిపుణులు తమ ఉనికిని చాటుకోవాలంటే తక్షణమే నైపుణ్యాలను పెంచుకోవడం (ఖజూంఎఅశ్రీశ్రీఅఅస్త్ర) తప్పనిసరిగా మారింది.

గత 24 గంటల్లో వెలువడిన మార్కెట్ సంకేతాల ప్రకారం.. టెక్ రంగం వేగంగా ఆటోమేషన్ వైపు మళ్లుతోంది. క్లయింట్ల డిమాండ్ మేరకు భారతీయ ఐటీ సర్వీస్ కంపెనీలు తమ కార్యకలాపాల్లో జనరేటివ్ ఏఐ (+వఅూ×)ని విరివిగా వాడుతున్నాయి. దీనివల్ల సంప్రదాయ సపోర్ట్ రోల్స్‌లో ఉన్నవారికి ముప్పు పొంచి ఉండగా, స్పెషలైజ్డ్ టెక్నికల్ పొజిషన్లలో ఉన్నవారు మాత్రం సురక్షితంగా



| ఉద్యోగ విభాగం | రిస్క్ స్థాయి | నియామకాల పరిస్థితి |
|---|---|---|
| డేటా అనోటేషన్ | ఎక్కువ | నిలిపివేత |
| ఏఐ ఆర్కిటెక్చర్ | తక్కువ | కొనసాగుతున్నాయి |
| సిస్టమ్ సపోర్ట్ | ఓ మోస్తరు | మందగమనం |

ఉన్నారు. భారతీయ ఐటీ ఉద్యోగులకు ఇది ఒక కీలక మలుపు వంటిది. ఉద్యోగ భద్రత కోసం మారుతున్న ఇండస్ట్రీ ప్రమాణాలకు అనుగుణంగా త్వరగా అప్‌డేట్ అవ్వాల్సి ఉంటుంది.

**భారత ఐటీ హబ్‌లపై ఏఐ లేఆఫ్స్ ఎఫెక్ట్**
బెంగళూరు, హైదరాబాద్, పుణె వంటి నగరాల్లో ఉద్యోగాల మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఇక్కడి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (+జజ) తక్కువ మందితో ఎక్కువ పని చేసేలా (ఞముఖఅ్ ముఎం) తమ వ్యూహాలను మారుస్తున్నాయి. ముఖ్యంగా మాన్యువల్ టెస్టింగ్, బేసిక్ డేటా ఎంట్రీ వంటి పనులకు డిమాండ్ తగ్గుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అదే సమయంలో ప్రాంప్ట్ ఇంజనీరింగ్, మోడల్ ఫైన్-ట్యూనింగ్‌లో నైపుణ్యం ఉన్నవారికి అవకాశాలు పెరుగుతున్నాయి. వివిధ విభాగాల్లో ప్రస్తుత ఉద్యోగ పరిస్థితులు ఎలా ఉన్నాయో కింది పట్టికలో చూడవచ్చు.

కొత్తగా గ్లోబల్ జాబ్ ఆఫర్లు అందుకున్న వారు వచ్చే 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని పరిశ్రమ నిపుణులు సూచిస్తున్నారు. కంపెనీలు ఇప్పుడు డిజిటల్ నైపుణ్యాలు ఉన్నవారికే ప్రాధాన్యత ఇస్తూ తమ అభ్యర్థుల జాబితాను వడపోస్తున్నాయి. అందుకే చాలా సంస్థలు తమ ఉద్యోగుల కోసం ఆటోమేషన్ టూల్స్‌పై క్రాష్ కోర్సులను నిర్వహిస్తున్నాయి. కెరీర్‌లో దీర్ఘకాలం నిలదొక్కుకోవాలంటే క్లౌడ్ కంప్యూటింగ్ పరిజ్ఞానం ఇప్పుడు ప్రాథమిక అవసరంగా మారింది. ఏఐ సాయంతో ఉత్పాదకతను పెంచే వారికే కంపెనీలు పెద్దపీట వేస్తున్నాయి

# బంగారం ధరలు మళ్లీ పెరిగాయి..



**పశ్చిమాసియాలో యుద్ధం తారా స్థాయికి చేరింది. ఇరాన్-అమెరికా మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఈ ప్రభావం బంగారం ధరలు మీద పడుతోంది. దేశీయ మార్కెట్లో గత మూడు రోజుల నుంచి బంగారం, వెండి ధరలు పెరుగుతూ వస్తున్నాయి. అంతర్జాతీయ ఆందోళనకర పరిస్థితుల మధ్య**





**సామాన్యుడు బంగారం కొనే పరిస్థితి కనపడటం లేదు. పసిడి ధరలు అందనంత దూరానికి వెళుతున్నాయి. ఈ రోజు బంగారం ధరలు చూద్దాం.**

మే 21, గురువారం దేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము +శీశ్రీ౨ ధర రూ.49 పెరిగి రూ.15,993 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.45 పెరిగి రూ.14,660 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.37 పెరిగి రూ.11,995 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.4,900 పెరిగి రూ.15,99,300 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.4,500 పెరిగి రూ. 14,66,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.3,700 పెరిగి రూ.11,99,500 వద్ద ట్రేడ్ అవుతోంది.

హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.490 పెరిగి రూ.1,59,930 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.450 పెరిగి రూ.1,46,600 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.370 పెరిగి రూ.1,19,950 గా నమోదైంది.

విజయవాడ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.490 పెరిగి రూ.1,59,930 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.450 పెరిగి రూ.1,46,600 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.370 పెరిగి రూ.1,19,950 గా నమోదైంది.

# లోన్ రికవరీకి ఆర్‌బీఐ ప్రతిపాదనలు.. ఫోన్ బ్లాక్ చేస్తామంటే కుదరదు!

దిల్లీ: రుణాలు తిరిగి చెల్లించని సందర్భంలో వాటిని వసూలు చేసే విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త ప్రతిపాదనలతో ముందుకొచ్చింది. లోన్ల రికవరీ పేరుతో కస్టమర్లను వేధించే బ్యాంకులకు అడ్డుకట్ట వేసేందుకు కఠిన నిబంధనలను ప్రతిపాదించింది. ఈమేరకు 'కండక్ట్ ఆఫ్ రెగ్యులేటెడ్ ఎంటిటీస్ ఇన్ రికవరీ ఆఫ్ లోన్స్ అండ్ ఎంగేజ్‌మెంట్ ఆఫ్ రికవరీ ఏజెంట్స్' పేరిట ముసాయిదా నిబంధనలను ప్రతిపాదించింది. దీనిపై మే 31 వరకు వాటాదారులు, ప్రజల అభిప్రాయాలను సేకరించనుంది. అక్టోబర్ 1 నుంచి ఈ నిబంధనలు అమలు చేయనుంది.



ఫోన్‌పై నియంత్రణకు నో
వ్యక్తిగత, కారు, హోమ్‌లోన్ విషయంలో రుణగ్రహీత సకాలంలో తిరిగి చెల్లింపులు చేయనప్పుడు మొబైల్‌ఫోన్‌ను లాక్ చేయడం, దాని ఫీచర్లను నిలిపివేయడం వంటివి బ్యాంకులు చేయకూడదని పేర్కొంది. ఒకవేళ ఆ మొబైల్ ఫోన్ లేదా టాబ్లెట్‌ను కొనుగోలు చేయడానికి సదరు బ్యాంకే లోన్ ఇచ్చి ఉంటే, అప్పుడు మాత్రమే ఫోన్ ఫీచర్లను నిలిపివేసే హక్కు బ్యాంకుకు ఉంటుందని ఆర్‌బీఐ స్పష్టంచేసింది. అది కూడా సదరు లోన్ బకాయి పడి 90 రోజుల గడువు దాటి ఉండాలి. కస్టమర్‌లకు నోటీసులు ఇచ్చినా స్పందించని సందర్భాల్లోనే చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. ఫోన్ బ్లాక్ చేసినప్పటికీ.. ఇంటర్నెట్, ఇన్‌కమింగ్ కాల్స్, అత్యవసర సేవలు, ప్రభుత్వ ఎమర్జెన్సీ అలర్టులు నిలిపివేయకూడదని పేర్కొంది. ఒకవేళ కస్టమర్ తన బకాయిని చెల్లిస్తే గంటలోనే ఫోన్‌పై ఉన్న ఆంక్షలు తొలగించాలి. ఆలస్యమైతే గంటకు రూ.250 చొప్పున బ్యాంకే తిరిగి రుణగ్రహీతకు పరిహారంగా చెల్లించాలి.

ఏజెంట్ల మాటలు రికార్డ్
లోన్ రికవరీ కోసం బ్యాంక్ ఉద్యోగులు లేదా రికవరీ ఏజెంట్లు చేసే అన్ని కాల్స్ సమయం, నంబర్లను రికార్డ్ చేయాలని ఆర్‌బీఐ ప్రతిపాదించింది. అలాగే వారు చేసే ఆడియో, టెక్స్ట్ సంభాషణలను భద్రపరచాలని బ్యాంకులకు సూచించింది. రుణాల వసూళ్లలో లోన్ ఏజెంట్లు/ఉద్యోగులు అసభ్య పదజాలం, బెదిరింపులకు దిగడం వంటివి చేయకూడదని స్పష్టంచేసింది. కస్టమర్ల వ్యక్తిగత వివరాలు, ఆడియో/ వీడియో రికార్డులను సోషల్‌మీడియాలో పెట్టడం, సామాజిక మాధ్యమాల ద్వారా అసభ్యకర సందేశాలు పంపడం, కాల్స్ చేసి పదేపదే వేధించడం వంటివి చేయకూడదని ఆర్‌బీఐ ప్రతిపాదించింది

# 'పేరు' తెచ్చిన సంపద.. ఈ కంపెనీలు 'పొరపాటు'న లాభపడ్డాయ్..!

భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ వైరల్ 'మెలోడీ' మూమెంట్ పుణ్యమా అని ఈ చాక్లెట్ తయారు చేసిన 'పార్లే' పేరు నెట్టింట మార్మోగింది. అది కాస్తా 'పార్లే ఇండస్ట్రీస్'కు కలిసొచ్చింది. మెలోడీతో దీనికి ఏం సంబంధం లేనప్పటికీ.. స్టాక్ మార్కెట్లలో ఈ కంపెనీ షేర్లు రాణిస్తున్నాయి. అయితే, ఇప్పుడే కాదు.. గతంలోనూ ఇలా పేర్ల గందరగోళంతో వేరే కంపెనీలు కారణం లేకపోయినా భారీగా లాభపడిన సందర్భాలున్నాయి. అవేంటో ఓసారి చూద్దాం..!

పార్లే..
మెలోడీ చాక్లెట్లను పార్లే ప్రొడక్ట్స్ సంస్థ తయారు చేస్తోంది. ఈ కంపెనీ స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కాలేదు. ఇప్పుడు మెలోడీ మూమెంట్‌తో పార్లే పేరు వైరల్ అవడంతో అదే పేరుతో స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ఉన్న పార్లే ఇండస్ట్రీస్ షేర్లలో ర్యాలీ కొనసాగుతోంది. వరుసగా రెండో రోజు ఈ కంపెనీ షేర్లు గురువారం అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి.

బాంబే ఆక్సిజన్..
2021లో కొవిడ్ మహమ్మారి భారత్ సహా యావత్ ప్రపంచాన్ని వణికించింది. ఆ సమయంలో మెడికల్ ఆక్సిజన్, ఆక్సిజన్ సిలిండర్ల పేర్లు వార్తల్లో మార్మోగాయి. దీంతో ఆక్సిజన్ పేరుతో ఉన్న కంపెనీల షేర్లు రాణించాయి. అలా 'బాంబే ఆక్సిజన్' కంపెనీ షేర్లు కూడా పెరిగాయి. వాస్తవానికి ఈ కంపెనీ ఆక్సిజన్ తయారీ వ్యాపారం నుంచి 2019లోనే బయటికొచ్చి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీగా మారింది. కానీ, పేరు అదే ఉండటంతో కొవిడ్ సమయంలో షేరు విలువ భారీగా పెరిగింది. 2021 మార్చి 31న దాదాపు రూ.11వేలు ఉన్న షేరు విలువ.. ఆ ఏడాది ఏప్రిల్ 20 నాటికి ఏకంగా రూ.25,500కు పెరగడం



గమనార్హం. ఒకానొక దశలో ఈ అసాధారణ ధరపై కంపెనీ నుంచి బీఎస్ఈ వివరణ కూడా కోరాల్సి వచ్చింది.

సిగ్నల్..
2021 జనవరిలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ 'యూస్ సిగ్నల్' అంటూ కేవలం రెండు పదాల పోస్ట్ చేశారు. నాడు మెసేజింగ్ యాప్ 'వాట్సప్'లో గోప్యతపై ఆందోళనలు వ్యక్తమైన సమయంలో 'సిగ్నల్' మెసేజింగ్ యాప్‌ను వినియోగించాలనే ఉద్దేశంతో మస్క్ ఆ పోస్ట్ పెట్టారు. అది కాస్తా మైక్రోక్యాప్ సంస్థ 'సిగ్నల్ అడ్వాన్స్'కు కలిసొచ్చింది. కేవలం రోజుల వ్యవధిలోనే ఈ కంపెనీ షేర్లు ఏకంగా 5వేలశాతం పెరగడం గమనార్హం.

జూమ్..
లాక్‌డౌన్ సమయంలో 'వర్క్ ఫ్రమ్ హోమ్' తప్పని సరిగా మారింది. దీంతో 'జూమ్' వీడియో కాన్ఫరెన్స్‌లకు ఆదరణ పెరిగింది. ఆ సమయంలో ప్రముఖ జూమ్ వీడియో కమ్యూనికేషన్స్, చైనాకు చెందిన జూమ్ టెక్నాలజీస్ సంస్థల మధ్య మదుపర్లు గందరగోళానికి గురయ్యారు. దీంతో జూమ్ టెక్నాలజీస్ కంపెనీ షేర్లు రాణించాయి. చాలాసార్లు చైనా రెగ్యులేటర్లు ఈ కంపెనీ ట్రేడింగ్‌ను నిలిపివేయాల్సి వచ్చింది. అనంతరం చైనా కంపెనీ తన సింబల్‌న్ను౯ూవీ నుంచి ౯చీూగా మార్చుకుంది.

మెటా మెటీరియల్స్..
2021లో మెటావర్స్‌పై దృష్టిపెట్టిన ఫేస్‌బుక్ తన మాతృసంస్థ పేరు మెటాగా మార్చిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలకు ఏమాత్రం సంబంధం లేనప్పటికీ.. ఆ సమయంలో కెనడా మెటీరియల్స్ కంపెనీ 'మెటా మెటీరియల్స్' లాభపడింది. ఈ కంపెనీ షేర్లు అమాంతం పెరిగాయి.

లాంగ్ బ్లాక్‌చెయిన్..
2017లో క్రిప్టోకరెన్సీ పేరు మార్మోగిన సమయంలో 'లాంగ్ ఐలాండ్ ఐస్డ్ టీ కార్పొరేషన్' అనే కంపెనీ తన పేరులో 'బ్లాక్‌చెయిన్' అనే పదాన్ని చేర్చుకుంది. దీంతో 'లాంగ్ బ్లాక్‌చెయిన్ కార్పొరేషన్' కంపెనీ షేర్లు రాణించాయి. ఒకానొక దశలో 200శాతం వరకు పెరిగాయి.

ఎల్‌జీ..
గతేడాది అక్టోబరులో దక్షిణకొరియా సంస్థ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ స్టాక్ మార్కెట్లలోకి అడుగుపెట్టింది. అది తమిళనాడుకు చెందిన ఎల్‌జీ బాలకృష్ణన్ అండ్ బ్రోస్ కంపెనీకి అనూహ్య లాభాలను తెచ్చిపెట్టింది. 'ఎల్‌జీ' పేరు విషయంలో మదుపర్లు గందరగోళానికి గురవడంతో ఈ తమిళనాడు కంపెనీ షేర్లను భారీగా కొన్నారు. ఎల్‌జీ బాలకృష్ణన్ అండ్ బ్రోస్ కంపెనీలో ఏకంగా రూ.4300 కోట్ల మేర పెట్టుబడులు పెరిగాయి. ఆ తర్వాత పొరపాటును గుర్తించిన కొందరు మదుపర్లు.. తమ సొమ్మును వెనక్కి తీసుకున్నారు.

## రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్బంగా గాంధీభవన్‌లో రక్తదానం



**హైదరాబాద్ ప్రతినిధి, మే 21 (నినాదం):** రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఖైరతాబాద్ జిల్లా (హైదరాబాద్ సెంట్రల్ ) డీసీసీ అధ్యక్షులు మోత రోహిత్ ముధిరాజ్ అధ్వర్యంలో గాంధీ భవన్ లో ఏర్పటు చేసిన రక్త ధన శిభిరం, రాజీవ్ గాంధీ ఫోటో ఎగ్జిబిషన్ లో గోషామహల్ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో రక్త ధానం చేశారు. ఈ కార్యక్రమం లో డీసీసీ ఖైరతాబాద్ జిల్లా(హైదరాబాద్ సెంట్రల్ ) కార్యదర్శి ముంద్రాయి శ్రీనివాస్ రక్త ధానం చేశారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**వికారాబాద్, మే 21(నినాదం):** పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన కొందుర్గు, పరిగి, లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు సంబంధించిన భూసేకరణ పనుల విషయమై నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ని కోరారు. గత ఫిబ్రవరి నెలలో పరిగి మున్సిపాలిటీ పరిధిలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాజెక్టు నిర్మాణానికి భూసేకరణ అనుమతులు త్వరలోనే మంజూరు చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులపై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, సి.ఎస్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారం రోజులలో భూసేకరణ పనులు ప్రారంభమవుతాయని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఉదయం పది లోపు పనులు ముగించండి

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్, మే 21(నినాదం):** ఉపాధి హామీ కూలీలు వేసవి ఎండల నుండి రక్షణగా ఉదయం చల్లటి వాతావరణంలో నిర్దేశించిన ఉపాధి హామీ పనులు ముగించుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం వికారాబాద్ మండలం పులుమద్ది గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ రోజు రోజుకు ఎండల తీవ్రత అధికమావుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధి కూలీలు ఉదయం పనులు ముగించువాలని సూచించారు. జాబ్ కార్డులు లేనివారికి కూడా వెంటనే ఉపాధి హామీ పనులు కల్పించాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. కూలీలు, ఇతరాత్ర క్షేత్రస్థాయిలో ఎండలో పనులు చేసేవారందరు కూడా చల్లని వాతావరణం లో పనులు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక భారత శిల్పి రాజీవ్‌గాంధీ

### మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు

### ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి





**పటాన్చెరు, మే21( నినాదం):** భారతదేశాన్ని ఆధునిక ప్రపంచం వైపు నడిపించిన మహోన్నత దార్శనికుడు, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. గురువారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఏర్పాటు చేసిన స్మారక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న 1984--1989 కాలం దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గదని, ఆయన తీసుకువచ్చిన విప్లవాత్మక చట్టాలు, దూరదృష్టితో కూడిన విధానాలే నేటి నవభారత ప్రగతికి బలమైన పునాదులని స్పష్టం చేశారు. స్వార్థ రాజకీయాలకు చెక్ పెడుతూ 1985లో రాజీవ్ గాంధీ తెచ్చిన 52వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని, పారదర్శకతను కాపాడిందని తెలిపారు. అలాగే, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందనే నమ్మకంతో 1988లో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు కనీస వయస్సును 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించి, కోట్లాది మంది యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. విద్యారంగాన్ని ఆధునీకీకరిస్తూ 1986 జాతీయ విద్యా విధానం ద్వారా గ్రామీణ ప్రతిభను వెలికితీసేందుకు ఆయన 'నవోదయ విద్యాలయాలు' స్థాపించారని గుర్తుచేశారు. నేడు భారతదేశం ప్రపంచ ఐటీ, టెలికాం రంగాలలో సూపర్ పవర్‌గా ఎదగడానికి, పల్లెల్లో సైతం సాంకేతికత విస్తరించడానికి ఆనాడే రాజీవ్ గాంధీ వేసిన కంప్యూటర్ విప్లవ పునాదులే కారణమన్నారు. మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం కోసం స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ, మహిళా రిజర్వేషన్ల ఆలోచనకు ఆయనే శ్రీకారం చుట్టారని, అదే తదనంతర 73, 74 రాజ్యాంగ సవరణలకు మార్గదర్శకమైందని వివరించారు. దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ శ్రేణులంతా కట్టుబడి పనిచేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పడమటి గోపాల్ రెడ్డి, సంగన్న గారి గోపాల్, మంజలి దస్తగిరి, అల్లం గారి నరసింహారెడ్డి, సంపత్ రెడ్డి, వెంకటేష్ నాయక్, నారాయణదాసు, మన్నే రాఘవేంద్ర, మణికంత, సందీప్ గౌడ్, లక్డారం మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, ముత్తంగి అశోక్, వెంకటేశ్, మురళి, స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**వికారాబాద్, మే 21(నినాదం):** పూడూరు మండలం మిట్ట కంకల్ గ్రామస్తులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో పోచమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి సహకరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలోని అనేక గ్రామాల నుంచి గ్రామస్తులు తమ వద్దకు వచ్చి ఆంజనేయస్వామి దేవాలయాలు, ఇతర దేవాలయాల నిర్మాణానికి సహాయం కోరుతున్నారని తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఇటీవల పరిగి నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో దేవాలయాల నిర్మాణానికి ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. దీనికి సంబంధించిన అప్లికేషన్ ఫారమ్స్ ప్రతి మండల అధ్యక్షునికి పంపించామని చెప్పారు. అందువల్ల పరిగి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ముఖ్య నాయకులు, గ్రామస్తులు ఆ అప్లికేషన్ ఫారమ్స్ తీసుకొని పూర్తి చేసి తిలక్ రోడ్‌లోని మొగిలికుంట సమీపంలో ఉన్న రాష్ట్ర ఎండోమెంట్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ చంద్ర శేఖర్కు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం తరపున కొత్త దేవాలయాల నిర్మాణానికి సుమారు రూ.20 లక్షల వరకు నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల గోపాల్,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అచ్చంపేట బీఆర్ఎస్ ఇంచార్జీగా శుభప్రద పటేల్



**వికారాబాద్, మే 21 (నినాదం):** బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు డిజిటల్ ప్రక్రియలో భాగంగా 119 నియోజకవర్గాలకు ఇంచార్జీలను ప్రకటించిన కేసీఆర్ ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ అచంపేట్ నియోజకవర్గానికి ఇంచార్జి గా వికారాబాద్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు నూలి శుభ ప్రద్ పటేల్ గురువారం నియమించారు. ఈ సందర్భంగా శుభ ప్రద్ పటేల్ మాట్లాడుతూ తనపైన నమ్మకం తో అచ్చంపేట్ ఇంచార్జి బాధ్యతలు ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు , సబితా ఇంద్రారెడ్డి లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

### పోలీసు శిక్షణ కేంద్రంలో బోరు బావి పనులు ప్రారంభించిన ఎస్పీ



**వికారాబాద్, మే 21(నినాదం ):** వికారాబాద్ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం డిటిసీలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ గురువారం నూతన బోరు బావి తవ్వకం పనులకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శిక్షణ కేంద్రంలో మౌలిక వసతులను కల్పించేందుకు ప్రత్యేకచర్యలు తీసుకు ఒంటున్నామన్నారు. అనంతరం అధికారులతో సమావేశమై ఆయా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిటిసి డిఎస్పీ శ్రీనివాసులు, డిసిఆర్బి డిఎస్పీ జానయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

### శాశ్వత పరిష్కార దిశగా జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్య

#### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ యాదవ్



**జవహర్‌నగర్, మే 21 (నినాదం):** ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తూ జవహర్ నగర్ ప్రాంత ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు గురువారం నగరంలో జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్య శాశ్వత పరిష్కారానికి ఉన్నత అధికారులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి డంపింగ్ యార్డ్ తరలింపు పై నాయకులు తమ ఆలోచనలు సూచించడం జరిగిందన్నారు అందులో భాగంగానే శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి తోపాటు జిల్లాలోని కీలకమైన నాయకులందరూ హాజరై డంపింగ్ యార్డ్ ను పరిశీలిస్తారని తెలిపారు. జవహర్ నగర్ ప్రాంతంలోని ప్రజలు దమ్మాయిగూడ ప్రజలు డంపింగ్ యార్డ్ బాధిత ప్రజలందరూ హాజరై డంపింగ్ యార్డ్ వల్ల ఎదురయ్యే సమస్యలను అఖిలపక్ష నేతలు అధికారులకు వివరించాలని ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

### సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**అల్వాల్, మే 21 (నినాదం) :** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోనిఓల్డ్ ఆల్వాల్ ఎంఈఎస్ హౌసింగ్ కాలనీ లో గురువారం33 లక్షల వ్యయంతో కూడిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం చేసిన మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్. కాలనీవాసులు తో కలిసి ప్రారంభించుకోవడం జరిగిందని మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ పేర్కొన్నారు.కాలనీ మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా ఈ పనులు చేపట్టామని మాజీ కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,రాజిరెడ్డి, బాల్ రెడ్డి,శ్రీధర్,ప్రతాప్, కరుణాకర్, సుజాత, రజిత,కావ్య, శ్వేత, భాను, దివ్య స్థానిక నాయకులుబొబ్బిలి సురేందర్ రెడ్డి,,లడ్డు రెడ్డి, వెంకటేష్ గౌడ్ దిగ్గ స్వామి శ్రీశైలం యాదవ్,రాజేంద్ర యాదవ్,సందీప్ రెడ్డి,నరేష్ రెడ్డి, దేవేందర్, బబ్లు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

### డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా



**ఆమనగల్లు, మే 21(నినాదం):** రైతన్నలు మధ్య దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఆమనగల్లు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి ధాన్యాన్ని అమ్ముకోవచ్చని డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా కోరారు. గురువారం మార్కెట్ యార్డు ఆవరణలో వరి ధాన్యం అమ్మేందుకు వచ్చిన రైతన్నల కోసం గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంచినీళ్ల బాటిళ్లు, మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. గురువారం రైతులకు నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులెవ్వరు అధైర్య పడొద్దు చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలుకు ప్రాథమిక సహకార సిబ్బంది సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని దీనితోపాటు సన్న రకం వడ్లకు రూ. 500 బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన వివరించారు. మార్కెట్ యార్డ్ ఆవరణలో రైతుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని మరోసారి ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ ధోనాదుల సత్యం, ఆమనగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, దుడ్డు ఆంజనేయులు, ఎనుముల రమేష్, ఎంగలి భాగ్యలక్ష్మి రఘు, నాగిళ్ల జగన్, అనూష శ్రీశైలం, రామ్ నుంతల సర్పంచ్ శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్, సైదులు గౌడ్, పాండు, వేణు, ఏఈవోలు మీనాక్షి భూదేవి, సింగల్ విండో సీఈఓలు పద్మాకర్ రెడ్డి దేవేందర్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 'వాక్ ఫర్ వాటర్' ఎఫెక్ట్: తూతూమంత్రంగా నీటి సరఫరా..

### • రిజర్వాయర్లు ఉన్నా ట్యాంకర్ల దందానే ముద్దా?

**రాజేంద్రనగర్, మే 21 (నినాదం):** ప్రజల దాహార్తిని తీర్చడానికి 'వాక్ ఫర్ వాటర్' కార్యక్రమం కొనసాగింపు చర్యల్లో భాగంగా గురువారం భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు మణికొండ, నెక్నాంపూర్ పరిధిలోని రిజర్వాయర్ల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎల్.ఐ.సి కాలనీ శ్మశాన వాటిక వద్ద ఉన్న 1 ఎం.ఎల్.డి సామర్థ్యం గల రిజర్వాయర్ ను వారు సందర్శించి, అక్కడి పరిస్థితిపై మండిపడ్డారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ

**దశాబ్ద కాలంగా వృధాగా ప్రజా ధనం!**

ప్రజా ధనం రూ. 3 కోట్ల 68 లక్షలు ఖర్చు పెట్టి, 2014 డిసెంబర్ 3న రిజర్వాయర్ ను ప్రారంభించినప్పటికీ.. నేటికీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకపోవడం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. గతేడాది క్రితమే పనులు పూర్తయినా ఇప్పటికీ వినియోగంలోకి తేకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ప్రశ్నించారు. 'వాక్ ఫర్ వాటర్' కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చిన భారీ స్పందన చూసి అధికారులు తాత్కాలిక చర్యలకు దిగారు" అలకాపూర్ స్పోర్ట్స్ పార్క్ లోని 2.5 ఎం.ఎల్.డి సామర్థ్యం గల రిజర్వాయర్ కేవలం రెండు రోజులు మాత్రమే తూతూమంత్రంగా నీటిని సరఫరా చేసి అధికారులు చేతులు దులుపుకున్నారని స్థానికులు ఆరోపించారు. ఈ రిజర్వాయర్ ద్వారా మొత్తం అలకాపూర్ కాలనీ ప్రజలందరికీ సంపూర్ణంగా నీటిని సరఫరా చేసే సామర్థ్యం ఉన్నప్పటికీ, అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని డిమాండ్ చేశారు.

**పార్కు ఉంది కానీ.. పిల్లలకు ప్రవేశం లేదా?**

మరోవైపు, అలకాపూర్ స్పోర్ట్స్ పార్క్ లో పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులు ఉన్నప్పటికీ, 'పార్కులోకి రావద్దని, వస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం' అంటూ హెచ్చరిక బోర్డులు పెట్టడం ఎంతవరకు సమంజసమని స్థానికులు, నాయకులు ప్రశ్నించారు. ఈ బోర్డులపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



**ట్యాంకర్ల దందా కోసమేనా ఈ నిర్లక్ష్యం?**

రిజర్వాయర్ల ద్వారా నేరుగా ఇళ్లకు నీటి సరఫరా చేయకుండా.. జలమండలి అధికారులు ట్యాంకర్ల దందాను ప్రోత్సహిస్తున్నారని నాయకులు ఆరోపించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికే స్థానిక శాసనసభ్యుడు పార్టీ మారారని ప్రగల్భాలు పలికే భజన బృందానికి, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులు, ప్రజా సమస్యలపై కనీస అవగాహన కొరవడిందని ఈ సందర్భంగా నాయకులు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మణికొండ, నెక్నాంపూర్ నాయకులు సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, గోరుకంటి విఠల్, షేక్ ఆరిఫ్, భాను చందర్, సుమనళిని, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ గడ్డ దేవాలయానికి ప్రత్యేక ర్యాంపు..

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### జాతీయ రహదారి విస్తరణ అధికారులతో సమీక్ష



**పటాన్చెరు మే 21 (నినాదం):** జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం లో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక గణపతి దేవాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ర్యాంపు, మెట్లు ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం జాతీయ రహదారి విస్తరణ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, ఆలయ కమిటీ పాలకవర్గం, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి దేవాలయం సమీపంలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే గణేష్ గడ్డ దేవాలయం ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోందని తెలిపారు. ప్రతిరోజు వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గుడి సమీపంలో చేపడుతున్న పనుల మూలంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా జాతీయ రహదారి నుండి నేరుగా దేవాలయం పరిసరాల్లోకి వచ్చే విధంగా ప్రత్యేక ర్యాంపు ఏర్పాటు చేయడంతో పాటు, స్వాగత తోరణం నుండి ఆలయం వరకు మెట్ల నిర్మాణం, నూతన ఆర్చి,.గుడి చుట్టూ 50 అడుగుల సామర్థ్యంతో సిసి ఫ్లోరింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా పైన పేర్కొన్న పనులన్నీ పూర్తి చేయాలని జాతీయ రహదారుల డిఈ రామకృష్ణను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకపోతే.. గుడి సమీపంలో అండర్ పాసెజ్ సైతం నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, స్థానిక కౌన్సిలర్లు రాజు, లత, మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, వెంకన్న, ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, ఆలయ ఈవో లావణ్య, సీనియర్ నాయకులు నర్సింహ రెడ్డి, శ్రీకాంత్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ సదస్సు

### ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ అరవింద్ సహాయ్, ముఖ్య వక్తగా డాక్టర్ ఇమంది శంకరరావు




**పటాన్చెరు, మే21(నినాదం):** భారతదేశంలో ప్రాక్టీస్-ఆధారిత విద్య యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దే లక్ష్యంతో, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోని స్కూల్ ఆఫ్ బిజినెస్ జూన్ 26-27 తేదీలలో పాప్ కాన్ 2026 పేరిట ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ రెండు రోజుల సదస్సును నిర్వహించనుంది. ఆచరణాత్మక విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణుల కోసం భారతదేశపు మొట్టమొదటి ప్రత్యేక సదస్సుగా దీనిని అభివర్ణిస్తూ, గీతం సెంటర్ ఫర్ బిజినెస్ ఎంగేజ్ మెంట్ చైర్ పర్సన్ డాక్టర్ జోసెఫ్ పాల్ గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సు దేశంలో ఆచరణాత్మక విద్యావేత్తల కోసం ఒక జాతీయ ఉద్యమానికి నాంది పలుకుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సదస్సుకు మేనేజ్ మెంట్ డెవలప్ మెంట్ ఇన్ స్టిట్యూట్ గుర్గావ్ డైరెక్టర్, బిర్లానూ లిమిటెడ్, టాటా ఏఐఏ, మ్యాటర్, బ్రాండ్ స్కేప్స్, వర్ధమాన్ లలో స్వతంత్ర డైరెక్టర్ గా ఉన్న ప్రొఫెసర్ అరవింద్ సహాయ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, ఎండిఐ గుర్గావ్ మాజీ చైర్మన్, జీఎంఆర్ గ్రూపు స్వతంత్ర డైరెక్టర్ డాక్టర్ ఇమంది శంకరరావు ముఖ్య వక్తగా కీలకోపన్యాసం చేయనున్నట్టు ఆయన తెలియజేశారు.

ఆచరణాత్మక విద్యకు భారతదేశంలో పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని, పరిశ్రమ నైపుణ్యాన్ని విద్యా రంగానికి తీసుకువచ్చే నిపుణులకు అవసరమైన పరికరాలను అందించడానికి, వారిని అనుసంధానించడానికి, సాధికారత కల్పించడానికి పాప్ కాన్ 2026 రూపొందించామన్నారు. ఈ సదస్సులో ప్యానెల్ చర్చలు, నిపుణుల ప్రసంగాలు, కీలకోపన్యాసాలు, కార్యశాలలు, నెట్ వర్కింగ్ అవకాశాల ద్వారా ఆచరణాత్మక నిపుణులు, విద్యావేత్తల ప్రత్యేక సమ్మేళనం ఉంటుందని డాక్టర్ జోసెఫ్ తెలిపారు.

పరిశ్రమ నుంచి విద్యారంగానికి మారడం, ఆచరణాత్మక నిపుణుల అంతర్దృష్టులను విద్యాపరమైన కఠినత్వంతో అనుసంధానించడం, కేస్ స్టడీస్, కేస్ లెట్లకు సహకరించడం, విద్యా రంగంలో వృత్తి అవకాశాలను అన్వేషించడం, నిర్మాణాత్మక పరివర్తన ప్రణాళికలను రూపొందించడం, ఉన్నత విద్యలో ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రను అర్థం చేసుకోవడం వంటివి ఈ సదస్సులోని ముఖ్యాంశాలుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యావేత్తలు, ఆచరణాత్మక నిపుణుల మధ్య పరిచయాలు, సహకారం, పరస్పర సంభాషణకు కూడా వీలుకల్పిస్తుందన్నారు. ఈ సదస్సు ముఖ్యంగా ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీసు, అసిస్టెంట్ లేదా అసోసియేట్ ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్, అనుబంధ అధ్యాపకులు, అతిథి ఉపన్యాసకులు, బోధనపై ఆసక్తి ఉన్న పారిశ్రామికవేత్తలు, విద్యా రంగంలో వృత్తిని ఆశించే నిపుణులు, కార్పొరేట్ శిక్షకులు, కన్సల్టెంట్లు, అలాగే విద్యా సంస్థల డీన్లు, డైరెక్టర్లు, రిక్రూటర్లకు ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ జోసెఫ్ పాల్ వివరించారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, రుసుము తదితర వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ అలేఖ్య మారంను cbe@gitam.edu కు ఈ-మెయిల్ ద్వారా కానీ, లేదా 96500 89575లో సంప్రదించాలని ఆయన సూచించారు.

# ప్రజాపాలన జిల్లా స్థాయి సభను విజయవంతం చేయాలి

**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని**

**కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం**




**కరీంనగర్, మే20(నినాదం):** ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22న శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే జిల్లా స్థాయి సభను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.జిల్లా స్థాయి సభ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమం ప్రారంభం నుంచి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సాధించిన పురోగతిని దృశ్య రూపంలో ప్రదర్శించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి శాఖ తమ ప్రగతిపై సంక్షిప్త నివేదిక సిద్ధం చేయాలని తెలిపారు.ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులు, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, ఆర్థిక సహాయం, అవగాహన కార్యక్రమాలు, బడిబాట, ఉద్యోగ మేళాలు వంటి అంశాలను సభలో వివరించాలని ఆదేశించారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంకు అనుసంధానం, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను సభలో ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు.శాఖల వారీగా సాధించిన విజయాలు, లబ్ధిదారుల అనుభవాలు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా చర్చించాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, సీపీవో రామ్ దత్తారెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి షాపులో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి

**డిసిపి వెంకటరమణ**



**జమ్మికుంట, మే 20 (నినాదం):** ప్రతి షాపులో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని డిసిపి వెంకటరమణ సూచించారు. ఇటీవల దొంగతనాలు ఎక్కువగా కావడంతో మంగళవారం హుజురాబాద్ లోని పలు బంగారు షాపుల్లో సందర్శనలో భాగంగా ఆయన మాట్లాడారు. వేరే ప్రాంతాల నుంచి వచ్చేవారిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. షాపులోకి వచ్చిన వారి వద్ద విధిగా ఆధార్ కార్డు తీసుకోవాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు వచ్చినప్పుడు వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిం చాలని, అవసరమైతే పోలీసుల సహాయం తీసుకోవాలని అన్నారు. అపరిచిత వ్యక్తులకు కిరాయి ఇచ్చేవారు వారికి సంబంధించిన ఐడెంటి కార్డులు తీసుకోవడంతోపాటు పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. షాపులు మూసే సమయంలో ఒకటికి రెండుసార్లు తాళం సరి చూసుకోవాలన్నారు. అనుమానితులు భావిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి మాధవి, సీఐ కరుణాకర్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్ధరాత్రి ఆకతాయిల హల్చల్

**ఎడ్లు కొనుగోలు చేసి వస్తున్న వారిపై దౌర్జన్యం**

**బంగారం నగదు ఇవ్వాలంటూ దాడిపోలీసులను ఆశ్రయిం చిన బాధితులు**



**జమ్మికుంట, మే 21 (నినాదం):** జమ్మికుంట పాత మున్సిపాలిటీ సమీపంలో అర్ధరాత్రి చిత్తుగా మద్యం సేవించిన 12 మంది యువకులు ఎడ్లను కొనుగోలు చేసి వస్తున్న వాహనాన్ని ఆపి వారిపై దాడి చేయడమే కాకుండా బంగారం నగదు ఇవ్వాలంటూ మూడు గంటల పాటు నరకయాతన చూపుతూ దౌర్జన్యానికి పాల్పడ్డ ఘటన కరీంనగర్ జిల్లాలో ఇప్పటికే వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా ప్రసారం కాక ఈ విషయం పోలీసుల అలసత్వాన్ని చూసి సంచలనం సృష్టిస్తుంది. నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం తూరుబాయి గూడెం గ్రామానికి చెందిన నలమాద ఆంజనేయులు, వ్యాన్ డ్రైవర్ ఆవుల రాములు, మరొక వ్యక్తి కలిసి ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో సదయ్య అనే వ్యక్తి నుండి మూడు ఎడ్లను కొనుగోలు చేయడానికి వెళ్లారు. ఎడ్లను కొనుగోలు చేసి తిరిగి జమ్మికుంట కు వస్తుండగా అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో జమ్మికుంట పాత మున్సిపాలిటీ వద్ద సుమారు 12 నుండి 15 మంది యువకులు చిత్తుగా మద్యం సేవించి వ్యాను అద్దాలను ధ్వంసం చేశారు. ఆకతాయిలు అంతటితో ఆగకుండా పైశాచికంగా ప్రవర్తిస్తూ ఆంజనేయులు వద్ద ఉన్న చేతికి ఉన్న ఉంగరం తో పాటు అతని సెల్లు నుండి 2000 రూపాయలు ఫోన్ పే చేసుకుని నగదు ఎనిమిది వేల రూపాయలు తీసుకున్నారు. డ్రైవర్ ఆవుల రాములు నుండి 9వేల రూపాయలు తీసుకొని ఫోన్ పేతో వెయ్యి రూపాయలు చేయించుకున్నారు. అనంతరం వారిని ఆటోలో ఎక్కించుకొని దుబ్బ మల్లన్న ఆలయ పరిసరాల్లోకి తీసుకొని వెళ్లి లక్ష రూపాయలు ఇవ్వాలి లేకపోతే మిమ్మల్ని చంపేస్తామంటూ బెదిరించడంతోపాటు మూడున్నర గంటల పాటు నరకయాతన చేశారు. బాధితులు కాళ్ళ వేళ్ళ పడి మొక్కిన కనికరించకుండా ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తూ దాడికి పాల్పడ్డారు. అటుగా కొంతమంది ద్విచక్ర వాహనాలపై వస్తుండగా వారిని చూసి వదిలివేయడంతో ప్రాణం గుప్పిట్లో పెట్టుకుని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గతంలో ఇదే తరహాలో జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుని సైతమం 12 మంది దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఈ విషయంపై బాధితులు జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా స్పందించిన పోలీసులు సుమారు 8 మందిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. ఈ విషయంపై పట్టణ సిఐ మాట్లాడుతూ, ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా ఈ విషయాన్ని సెటిల్మెంట్ చేసేందుకు పట్టణానికి చెందిన ఇద్దరు పెద్ద మనుషులు జోక్యం చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. రాత్రి పోలీస్ గస్తీ పెంచాలని కోరుతున్న ప్రజలులిరాత్రిపూట పట్టణంలో పోలీసులు గస్తి పెంచాలని ముఖ్యంగా ఇలాంటి ఏరియాలలో ప్రత్యేక శ్రద్ధ చూపెట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. అర్ధరాత్రి 12 తర్వాత మద్యం మత్తులో చాలామంది యువకులు రోడ్లమీద సంచారం చేస్తూ ఇలాంటి ఘటనలకు పాల్పడడం తో పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంలో పోలీసులు ప్రత్యేక చొరవ చూపాలని వారు కోరుతున్నారు.

# పెండింగ్ కేసుల త్వరిత పరిష్కారంపై సీపీ దృష్టి

**శాంతిభద్రతల పరిరక్షణతో పాటు విజిబుల్ పోలీసింగ్,**

**సైబర్ అవగాహనపై ప్రత్యేక ఆదేశాలు**



**కరీంనగర్, మే 21(నినాదం):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించాలని, శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశించారు. గురువారం కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన అధికారులతో కేసుల పురోగతిని సమీక్షించారు. 2024 వరకు పెండింగ్లో ఉన్న పాత కేసులు, ఈ ఏడాది నమోదైన తీవ్రమైన నేరాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఆస్తి నేరాలు, మహిళలపై దాడు లు, పోక్సో చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు వేగవం తం చేయాలని సూచించారు. వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. నగరంలో విజిబుల్ పోలీసింగ్ స్పష్టంగా కనిపించేలా రాత్రి, పగలు పెట్రోలింగ్ను మరింత ముమ్మరం చేయాలని, డయల్-100 ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, అనుమానితుల కదలికలపై నిరంతర నిఘా ఉంచి, అవసరమైతే ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని సూచించారు. హోటళ్లు, లాడ్జీలలో గుర్తింపు కార్డులు, ఫోన్ నంబర్లు పరిశీలించిన తర్వాతే గదులు కేటాయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల జరిగిన నేపాలీ ముఠాల ఘటనల నేపథ్యంలో కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న నేపాలీ కార్మికుల వివరాలను స్టేషన్ వారీగా నమోదు చేయాలని ఆదేశించారు.

## మాదక ద్రవ్యాలపై పోలీసుల ప్రత్యేక డ్రైవ్

**డాగ్ స్క్వాడ్తో విస్తృత తనిఖీలు : ఎస్సై జి.మహేష్**



**ధర్మపురి మే 21( నినాదం ):** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. యువతను గంజాయి మరియు ఇతర నిషేధిత మాదక ద్రవ్యాల బారిన పడకుండా రక్షించేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో ధర్మపురి పట్టణంలో పోలీసులు డాగ్ స్క్వాడ్ సహాయంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి సూచనలతో, ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి ఆ. ఆధ్వర్యంలో ఎస్సై జి. మహేష్ మరియు పోలీస్ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ట్రెయిన్డ్ డాగ్ స్క్వాడ్ను వినియోగిస్తూ పట్టణంలోని ప్రధాన కూడళ్లు, కిరాణా దుకాణాలు, టీ స్టాళ్లు, పాన్ షాపులు, బస్టాండ్ పరిసరాలు, అనుమానాస్పద ప్రాంతాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు.గత కొంతకాలంగా జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగంపై వస్తున్న సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని పోలీసులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే అనుమానాల నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, నిషేధిత పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం వచ్చినా వెంటనే స్పందించేలా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు యువత జీవితాలను నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాత్కాలిక ఆనందం కోసం మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబ సంబంధాలు, చదువు, ఉద్యోగ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని చెప్పారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అలాగే పట్టణ ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరిన ఆయన, గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం రానున్న రోజుల్లో మరిన్ని ప్రత్యేక డ్రైవ్లు, ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. గంజాయి విక్రయాలు లేదా రవాణాలో పాల్గొనే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పోలీసుల 'మెరుపు' ఆపరేషన్

-గంటన్నరలోనే చైన్ స్నాచర్ అరెస్ట్



**హుస్నాబాద్, మే 21 (నినాదం);-** వృద్ధురాలిని నమ్మించి ఆమె మెడలోని బంగారు గొలుసును దొంగిలించిన నిందితుడిని హుస్నాబాద్ మరియు సీసీఎస్ పోలీసులు కేవలం 90 నిమిషాల వ్యవధిలోనే అత్యంత చాకచక్యంగా పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... అల్లెపు కృష్ణ అనే నిందితుడు అయిలేని లక్ష్మి (76) అనే వృద్ధురాలిని సమీపించి, ఆమెకు నెలకు రూ. 4,000 పెన్షన్ ఇప్పిస్తానని నమ్మబలికాడు. అనంతరం గాయత్రి బ్యాంకు వద్దకు వెళ్లి, లోపల లైన్ ఎంత ఉందో చూసి వస్తానని చెప్పాడు. కాసేపటి తర్వాత తిరిగి వచ్చి, బ్యాంకులో వేరే వ్యక్తికి ఫోటో తీయడానికి పుస్తెలతాడు కావాలని, ఫోటో దిగిన వెంటనే తెచ్చి ఇస్తానని నమ్మించి ఆమె మెడలోని దాదాపు రెండున్నర తులాల బంగారు చైన్ను తీసుకుని అక్కడి నుండి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదుతో వెంటనే అప్రమత్తమైన హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి, కానిస్టేబుల్ నరేష్ ఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక ఆధారాలు సేకరించారు. రంగంలోకి దిగిన సీసీఎస్ ఇన్స్పెక్టర్ పెండ్యాల దేవేందర్ మరియు వారి బృందం నేర స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్ను అత్యంత వేగంగా విశ్లేషించి నిందితుడి రూపురేఖలను గుర్తించారు. ఘటన జరిగిన ఒకటిన్నర గంటల వ్యవధిలోనే హుస్నాబాద్ బస్టాండ్ వద్ద నిందితుడైన అల్లెపు కృష్ణను సీసీఎస్ పోలీసులు విజయవంతంగా అదుపులోకి తీసుకున్నారు.హుస్నాబాద్ ఏసీపీ ఎస్. సదానందం పర్యవేక్షణలో ఈ కేసును రికార్డు సమయంలో ఛేదించిన సీసీఎస్ ఇన్స్పెక్టర్లు పెండ్యాల దేవేందర్, రవీందర్, సీసీఎస్ ఎస్ఐ తిరుపతి, హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు యాదగిరి, నగేష్, కానిస్టేబుల్ నరేష్లను సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ (ఐపీఎస్) ప్రత్యేకంగా అభినందించారు.

# రైతు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**మొక్కజొన్న రైతులపై కాంగ్రెస్ సర్కార్ కక్ష సాధింపు..**

**ట్రేడర్లకు మేలు చేస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారు..**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**జమ్మికుంట, మే 21 (నినాదం)** అహోరాత్రులు శ్రమించి, చెమటోడ్చి పండించిన పంటను అమ్ముకోవడానికి అన్నదాతలు అష్ట కష్టాలు పడుతున్నారని, కాంగ్రెస్ సర్కార్ పాలనలో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందిని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు . గురువారం జమ్మికుంట మార్కెట్ యార్డ్ లో మక్క జొన్నల కొనుగోలు కేంద్రాలను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 20 రోజులైనా మక్కలు కొనుగోలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కాంగ్రెస్ ఉదాసీనత వైఖరి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. గన్నీ బ్యాగులు సరఫరా చేయలేక ధాన్యాన్ని తరలించడానికి వాహనాలు ఏర్పాటు చేయలేక , తూకం వేయడానికి కేంద్రాలలో కనీసం కూలీలను కూడా ఏర్పాటు చేయలేని దౌర్భాగ్యస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుతో తలదించు కోవాలన్నారు. మొక్కజొన్న రైతులపై కాంగ్రెస్ సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మక్కల కొనుగోలు ప్రారంభించక పోవడంతో రైతులు మార్కెట్ యార్డులోనే పడిగాపులు కాస్తున్నారని , ఇదే అదునుగా భావించిన కొంత మంది దళారులు, ట్రేడర్లు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. మక్కలకు కనీస మద్దతు ధర (ఎమ్ ఎస్ పి )ధర రూ.2400/-ఉంటే , కొంతమంది అధికారులు, ట్రేడర్లతో కుమ్మక్కై రైతులనుండి రూ.1600/- , రూ.1800లకే మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేస్తున్నారన్నారు. పంటలను సకాలంలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తూ దళారులను పెంచి ప్రోత్సహిస్తూ రైతులను నిలువు దోపిడీ చేయిస్తుందని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతాంగ సంక్షేమం అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదనే విషయం ఇలాంటి సంఘటనలతో స్పష్టంగా అర్థమవుతుందన్నారు. రైతులకు అన్యాయం చేయకుండా ఇప్పటికైనా న్యాయం జరిగే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని , యార్డులో ఉన్న మొక్కజొన్న పంటను ఎమ్మెస్పీ దర చెల్లించి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అధికారులు, ట్రేడర్లు కుమ్మక్కై రైతాంగాన్ని నిలుదోపిడి చేస్తున్న వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తో పాటు బిజెపి మండలాధ్యక్షుడు దొంతర వేన రమేష్ యాదవ్, పట్టణాధ్యక్షుడు కొలకాని రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుప్పాల రఘు, మాజీ జిల్లా కార్యదర్శి కనుమల్ల గణపతి, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, మాజీ మండలాధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, సర్పంచి పుప్పాల రాజారాం , శీలం శ్రీనివాస్ , రాజేష్ ఠాగూర్ ,టంగుటూరి రాజ్ కుమార్, ఆవుల తిరుపతి, జీడి మల్లేష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**మల్లాపూర్, మే 20 (నినాదం) :** మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన నవ తెలంగాణ విలేకరి నిమిషకవి రాజేష్ తండ్రి సారంగం ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కోరుట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డిజిఎం అట్ల సురేష్ కుమార్ బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇక్కడ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డీఎం రవి, మెట్ పల్లి బ్రాంచ్ మేనేజర్ నరేష్, సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, మాజీ జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముద్దం శరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా మాజీ ప్రధాని**

## రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు




**జమ్మికుంట, మే 21 (నినాదం) :** భారత మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మాట్లాడుతూ, అతి చిన్న వయసులోనే భారత ప్రధానిగా తన సేవలను అందించారని భారత ప్రధానిగా సాంకేతిక టెక్నాలజీ రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకురావడం జరిగిందని అన్నారు. మొబైల్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ప్రజలకు టెలిఫోన్ సెల్ ఫోన్ ఇంటర్నెట్ వంటి సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడంలో ఆయన కీలకంగా కృషి చేస్తారని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు నేటి యువత రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి దుబ్బ మల్లన్న స్వామి ఆలయ చైర్మన్ ముద్దమల్ల రవీందర్ మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వరరావు కౌన్సిలర్లు చందారాజు కుతాడి తిరుపతి మాచర్ల రాజు ఒగ్గు రమేష్ పాతకాల అనిల్ తోపాటు కాంగ్రెస్ నాయకులు దేశి నీకోటి మొలుగూరి సదయ్య పొనగంటి రవీందర్ బొంగోని వీరన్న గౌడ్ రామ్ రెడ్డి పంజాల అజయ్ దొడ్డ శ్రీకాంత్ మధు మైనార్టీ సెల్ అధ్యక్షులు సలీం యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, శ్రీహరి వినయ్ లింగారావు చెందింటి నాగేందర్ పవన్ ప్రవీణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ

## ఆశయాల సాధనే లక్ష్యం

**ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి**



**మెట్ పల్లి, మే 21 ( నినాదం) :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మెట్ పల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు రెండు నిమిషాల మౌనం పాటించి రాజీవ్ గాంధీకి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమిరెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునిక భారతంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. సమాచార సాంకేతిక రంగానికి పునాది వేసి కంప్యూటర్ విప్లవానికి శ్రీకారం చుట్టిన నాయకుడు రాజీవ్ గాంధీయేనని పేర్కొన్నారు. టెలికమ్యూనికేషన్ రంగ అభివృద్ధికి ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రగతికి దోహదపడ్డాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు సాంకేతికతను చేరువ చేసి యువతకు కొత్త అవకాశాలు కల్పించారని చెప్పారు. అదేవిధంగా పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించడం, విద్యా రంగంలో సంస్కరణలు తీసుకురావడం వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు రాజీవ్ గాంధీ నాయకత్వంలో అమలయ్యాయని కొనియాడారు. దేశ సమగ్రత, లౌకికవాద పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అనంతరం జెట్టి లింగం మాట్లాడుతూ యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించిన నాయకుడిగా రాజీవ్ గాంధీ ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ పొట్ట ప్రేమ్, బండలింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగోలి బాలయ్య, రైతు నాయకులు పూడుకారపు ఈశ్వర్ రెడ్డి, న్యాయవాది వంగ వేణు, తదితరులుపాల్గొన్నారు.

**రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా**

## ఘన నివాళులు



**కరీంనగర్, మే21(నినాదం)** మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని గురువారం కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, డైరెక్టర్లు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.డీసీసీ ఆదేశాలు, కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్రావు సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల నరసన్న మాట్లాడుతూ, దేశ యువతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేయడంలో, కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధిలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. సమాచార సాంకేతిక రంగానికి బలమైన పునాదులు వేసిన నాయకుడిగా ఆయనను కొనియాడారు.దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఇందిరా గాంధీ , రాజీవ్ గాంధీ కుటుంబ సేవలను గుర్తు చేస్తూ, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మార్కెట్ యార్డుకు వరి, మక్క జొన్న పంటలను తీసుకువచ్చిన రైతులకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

# నగర ప్రజలకు అందుబాటులో ఓపెన్ జిమ్

**ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా 24వ డివిజన్లో ప్రారంభం**



**కరీంనగర్, మే 21(నినాదం):** నగరంలోని 24వ డివిజన్లో ప్రజల ఆరోగ్యాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ వ్యాయామశాలను గురువారం ఘనం గా ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన "ఫిట్ ఇండియా" కార్యక్రమం స్ఫూర్తితో, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకా రంతో మలయప్ప ఫౌండేషన్ కార్పొ రేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా ఈ వ్యాయామశాలను ఏర్పాటు చేశా రు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మే యర్ యాదగిరి సునీల్ రావు, 24వ డివిజన్ కార్పొరేటర్ ఒంటెల సత్యనా రాయణ రెడ్డి, 22వ డివిజన్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి, పాలకవర్గ సభ్యులు, వాకర్లు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**చోరీలకు పాల్పడుతున్న**

## ఇద్దరు నిందితుల అరెస్ట్

**జమ్మికుంట మే 21 (నినాదం):** జమ్మికుంట ,హుజురాబాద్ వీణవంక తో పాటు పరిసర ప్రాంతాలలో వరుస చోరీలకు పాల్పడుతూ తప్పించుకొని తిరుగుతున్న ఇద్దరు నిందితులను పోలీసులు పట్టుకున్నారు. వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కృష్ణ కాలనీకి చెందిన చల్లా శ్రీకాంత్, మిరియాల భాస్కర్, గాజె సాయిచంద్ ముగ్గురూ కలిసి ఒంటరిగా ఉన్న ఇండ్లు వృద్ధులను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడే వారిని తెలిపారు. ముందుగా వారికి ఉన్న ద్విచక్ర వాహనంపై రెక్కీ నిర్వహించి తదన అనంతరం ముగ్గురు కలిసి రాత్రి వేళలో దొంగతనం చేసేవారు. జలసాలకు అలవాటు పడిన వీరు బంగారాన్ని ఫైనాన్స్ లో పెట్టి వచ్చిన డబ్బులను పంచుకొని జల్సాలు చేసేవారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి చోరీ సొత్తుతో పాటు ఉపయోగించిన వాహనాన్ని మొబైల్ ఫోన్లో స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇరువురి పై కేసు నమోదు చేసి అరెస్టుకు తరలించినట్లు చెప్పారు.

# పోక్సో బాధితుల కోసమే భరోసా కేంద్రం

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**ప్రతిఒక్కరూ శారీరక దారుఢ్యం ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి**

**వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**





**వనపర్తి ప్రతినిధి, మే 21 (నినాదం):** పోక్సో కేసుల బాధితులకు తదుపరి మానసిక క్షోభ కలగకుండా వారి గోప్యతను కాపాడుతూ తగిన భద్రతను కల్పిస్తూ భరోసా కేంద్రాలు అండగా నిలుస్తున్నాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన "భరోసా సెంటర్", ఏఆర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జోగులాంబ గద్వాల జోన్ డిఐజి ఎల్ ఎస్ చాహన్ ముఖ్య అతిథులుగా హాజరై భరోసా కేంద్రం, జిమ్ సెంటర్‌ను ప్రారంభించారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, అదనపు ఎస్పీ రాజేష్, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, మీనా తదితరులు పాల్గొన్నారు. ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ మహిళలకు భరోసా కల్పించడమే భరోసా కేంద్రాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. హింస, వేధింపులు, లైంగిక దాడులకు గురైన మహిళలు, పిల్లలకు తక్షణ సహాయం, రక్షణ అందించేందుకు తెలంగాణ పోలీస్ విభాగం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 'భరోసా కేంద్రాలు' అద్భుతమైన ఫలితాలను ఇస్తున్నాయన్నారు. బాధితులకు ఒకే చోట అన్ని రకాల సేవలను అందించే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా వీటిని విస్తరిస్తున్నట్లు తెలిపారు. మద్యం సేవించడం వల్లే అనేక వేధింపులు, సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొంటూ ప్రజలు తమ అలవాట్లను మార్చుకుని మద్యం సేవనాన్ని తగ్గించాలని సూచించారు. "హెల్త్ ఈజ్ వెల్త్" అని పేర్కొంటూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని కోరారు. పాత భవనాలను పునరుద్ధరించి వినియోగించడం కూడా మంచి అలవాటని తెలిపారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న క్రీడా కార్యక్రమాలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే శారీరక దారుఢ్యం ఎంతో అవసరమని తెలిపారు. నల్లచెరువు మినీ ట్యాంక్‌బండ్ వద్ద రెండు జిమ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ మాట్లాడుతూ పోక్సో కేసుల బాధితులకు ఒకే చోట న్యాయ సహాయం, మానసిక భరోసా కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం 2018లో భరోసా కేంద్రాలను ప్రారంభించిందన్నారు. ఈ విధానం ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతూ వారికి అవసరమైన సహాయం అందించడం భరోసా కేంద్రాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ సహకారంతో ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ పోలీసులు, యువత జిమ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ?భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఒకే వాతావరణంలో వైద్యం, చట్టపరమైన సహాయం, మానసిక కౌన్సెలింగ్, పునరావాసం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ పోక్సో, రేప్ కేసుల బాధితులకు తదుపరి మానసిక క్షోభ కలగకుండా వారి గోప్యతను కాపాడుతూ తగిన భద్రతను భరోసా కేంద్రాలు చేకూరుస్తున్నాయన్నారు. తెలంగాణ పోలీస్ మహిళా భద్రత విభాగం ఐజి చారు సిన్హా నేతృత్వంలో రాష్ట్రంలో మహిళా భద్రతకు అత్యధిక ప్రాధాన్యత పోలీసు శాఖ కల్పిస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా, యువజన వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో పోలీస్ జట్టు విజేతగా నిలవగా, ఉపాధ్యాయుల జట్టు రన్నరప్‌గా నిలిచింది. అనంతరం పోలీసు సిబ్బందికి నూతన క్యాప్స్‌ను పంపిణీ చేశారు. డీఎస్పీలు బాలాజీ నాయక్, గిరి ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి ఇతర అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు సంస్థ స్థానం కల్పించాలి

**ఉద్యమకారుల ఫోరం నాయకులు**



**మిర్యాలగూడ మే 21(నినాదం):** జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరపాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కోరారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, తెలంగాణ ఉద్యమ నాయకులు మారం శ్రీనివాస్, మహమ్మద్ అస్లాం, మాలోతు దశరథ నాయక్, బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రతినిధులు ఎమ్మెల్యేతో ఆవిర్భావ వేడుకలపై చర్చించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ఉద్యమంలో పాల్గొన్న ముఖ్య నాయకులను, ఉద్యమకారులను సన్మానించాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను, ఉద్యమంలో పాల్గొన్న నాయకుల త్యాగాలను నేటి తరానికి గుర్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ ఫోరం నాయకులు మంద సైదులు, చీదళ్ల సత్యనారాయణ, ఇక్బాల్, లింగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



**కమలాపూర్ మే 21 (నినాదం):** మండలంలో రైతులు పండించిన వరి దాన్యం, మొక్కజొన్న పంటల కొనుగోళ్ల లో, జరుగుతున్న జాప్యం నిరసిస్తూ మండల బిజెపి పార్టీ ఆద్వర్యంలో గురువారం మండల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. వర్షాలు పడితే రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతినవరి మొక్కజొన్న పంటలను కొనుగోలు జరపాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## జీలుగు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి అరవింద్**



**అమరచింత, మే 21 (నినాదం):** జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అమరచింత మండల వ్యవసాయ అధికారి అరవింద్ కోరారు. ఈ సందర్భంగా గురువారం ఆయన రైతులను ద్వేషించి మాట్లాడుతూ వ్యవసాయ భూముల్లో కర్బన శాతాన్ని పెంచి, నేల సారాన్ని మెరుగుపరచడానికి పచ్చిరొట్ట ఎరువుల పంటలు ఎంతో ఉపయోగకరము, ముఖ్యంగా జీలుగ పంటను పచ్చిరొట్ట ఎరువుగా సాగు చేయడం ద్వారా నేలలో నత్రజని స్థిరీకరణ జరిగి, భూమి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు రసాయన ఎరువుల వినియోగం గణనీయంగా తగ్గుతుంది. జీలుగ పంట వేగంగా పెరిగి అధిక పచ్చి జీవపదార్థాన్ని అందించడం వల్ల భూమిలో సేంద్రియ కర్బన శాతం పెరుగుతుంది. తద్వారా భూమి తేమ నిల్వ సామర్థ్యం మెరుగుపడి, తదుపరి పంటలకు అధిక దిగుబడులు సాధించేందుకు దోహదపడుతుంది. జీలుగ విత్తనాల పూర్తి ధర క్వింటాల్‌కు రూ.16,350 కాగా, ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై క్వింటాల్‌కు రూ.8,175 మాత్రమే రైతులకు అందజేయబడుతుంది. 30 కేజీల బస్తా ధర 2453/- రూపాయలు. జీలుగా విత్తనాలు ఏ ఆర్ ఎస్ కె 01 అమరచింత, 02 నాగల కడుమూరు, హెచ్ సి ఎ 01 అమరచింత, హెచ్ ఎ సి ఎ 02 ప్రియదర్శిని, నందిమల్ల ఎక్స్ రోడ్ కిష్టం పల్లి , హెచ్ ఏ సి ఏ 03 కిష్టం పల్లి 5 కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. రైతులు తమ క్లస్టర్ పరిధిలోని ాజులాలను సంప్రదించి పర్మిట్ తీసుకుని విత్తనాలను పొందగలరు. అధిక ప్రయోజనాలు కలిగిన పచ్చిరొట్ట ఎరువుల పంటలను రైతులు విస్తృతంగా సాగు చేసి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోరుతున్నామని ఆయన అన్నారు. విత్తనాలను తీసుకోవడానికి ఇవ్వవలసిన జిరాక్స్ డాక్యుమెంట్స్ క్యుమెంట్స్, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి

**అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, మే 21(నినాదం):** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గోపాల్‌పేట ఐకేపీ కేంద్రం, గోపాల్‌పేట గోదాం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రం, ఏదుట్ల గ్రామంలోని లక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించిన అదనపు కలెక్టర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని సక్రమంగా తూకం వేసి, నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. అలాగే రైస్ మిల్లులు, గోదాముల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించిన ఆయన ధాన్యం దిగుమతి ప్రక్రియలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా త్వరితగతిన అన్‌లోడింగ్ నిర్వహించాలని సూచించారు. ధాన్యం రవాణా, నిల్వ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహిస్తూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు



## దివ్యాంగులకు త్వరితగతిన సదరం సర్టిఫికెట్లు అందించాలి

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్**



**హన్మకొండ, మే21, (నినాదం):** దివ్యాంగులకు త్వరితగతిన సదరం సర్టిఫికెట్లు యూ డి ఐ డి కార్డులు అందించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ అధికారులకు సూచించారు. హనుమకొండ జిల్లాలో దివ్యాంగుల కోసం ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రి, ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ప్రత్యేక సదరం / యుడీఐడీ క్యాంపులను గురువారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంపుల్లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, అసెస్‌మెంట్ ప్రక్రియ, అప్లోడ్ విధానం, దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అక్కడికక్కడే సదరం సర్టిఫికెట్లు జారీ చేసే విధానాన్ని స్వయంగా పర్యవేక్షించారు. దివ్యాంగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సదరం సర్టిఫికెట్లు, యుడీఐడీ కార్డులను త్వరితగతిన అందజేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. క్యాంపులకు వచ్చే దివ్యాంగుల కోసం త్రాగునీరు, కుర్చీలు, ప్రత్యేక కౌంటర్లు తదితర మౌలిక సదుపాయాలు సమృద్ధిగా కల్పించాలని సూచించారు. సదరం సర్టిఫికెట్ ప్రక్రియ పూర్తయిన అనంతరం యుడీఐడీ కార్డులను లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా స్పీడ్ పోస్టు ద్వారా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. దివ్యాంగులకు ప్రభుత్వ సేవలు మరింత వేగవంతంగా అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ మేన శ్రీనివాస్, ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్ర రెడ్డి, డీపీఎం (పెన్షన్స్) శ్రీనివాస స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు



**హనుమకొండ, మే 21,( నినాదం):** దేశ ఆధునిక సాంకేతిక విప్లవ పితామహుడు, దేశ మాజీ ప్రధానీ దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో గురువారం ఘన జరిగాయి. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువతకు ఓటు హక్కు కల్పించడంతో పాటు, ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త దేశ సేవలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా కమిటీ నాయకులు, నాయకురాళ్ళు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఎంజీఎం సర్కిల్‌లో నివాళులర్పించిన డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి. డీసీసీ కార్యాలయ కార్యక్రమం అనంతరం, వరంగల్ ఎంజీఎం సర్కిల్ లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు అయ్యూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠినచర్యలు

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**మిర్యాలగూడ మే 21 (నినాదం):** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. గురువారం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఇసుక రవాణా ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారితో ప్రత్యేక కౌన్సిలింగ్ సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు, కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగిందన్నారు. 2024 సంవత్సరంలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి రూ.35 కోట్ల ఆదాయం వచ్చిందని, 2025 సంవత్సరంలో అది రూ.43 కోట్లకు పెరిగిందన్నారు. ప్రస్తుతం 2026 సంవత్సరంలో ఇప్పటివరకు ఇసుక ద్వారానే ప్రభుత్వానికి రూ.83 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా పరిధిలో ఈ సంవత్సరం ఇప్పటివరకు దాదాపు196 అక్రమ ఇసుక రవాణా కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాపై అత్యంత సీరియస్‌గా ఉందని, చట్టవ్యతిరేకంగా ఇసుక తరలింపుకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ఇసుక తరలించడం, అధిక లోడ్‌తో వాహనాలు నడపడం, నకిలీ బిల్లులతో రవాణా చేయడం వంటి చర్యలు నేరమని తెలిపారు. రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా ఇసుక తరలింపుపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు. జిల్లాలో సహజ వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, రూరల్ సీఐ పి.ఎన్.డి ప్రసాద్, ఎస్.ఐ లు లక్ష్మయ్య, కృష్ణయ్య ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## మిస్టింగ్ వాటర్ బస్‌స్టాప్‌లను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే



**హనుమకొండ, మే21, (నినాదం):** ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో నగర ప్రజలకు ఉపశమనం కల్పించే దిశగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వినూత్నంగా ఏర్పాటు చేసిన మిస్టింగ్ వాటర్ బస్ స్టాప్‌లను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఇద్దరు కలిసి గురువారం ప్రారంభించారు. తొలుత విస్టింగ్ వాటర్ బస్ స్టాప్ లను హనుమకొండ ప్రభుత్వ మెటర్నిటీ ప్రసూతి ఆసుపత్రి ఆవరణతో పాటు పబ్లిక్ గార్డెన్స్ పరిసర ప్రాంతంలో ప్రారంభించి పరిశీలించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజా రవాణా వినియోగదారులకు తాత్కాలిక ఉపశమనం శీతల వాతావరణాన్ని కల్పించేందుకు ఈ ప్రత్యేక మిస్టింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం, వరంగల్, కరీంనగర్ వంటి నగరాలు ప్రస్తుతం ప్రాంతీయ వాణిజ్య, వ్యాపార సేవా కేంద్రాలుగా అభివృద్ధి చెందాయని అందులో భాగంగానే ప్రతిరోజూ భారీ సంఖ్యలో ప్రజలు ఈ నగరాలకు రాకపోకలను కొనసాగిస్తూ అధిక శాతం మంది ప్రజలు బస్సులు, ఆటోలు వంటి ప్రజా రవాణా వ్యవస్థలపైనే ఆధారపడుతున్నారని ఆయన తెలిపారు. నగరాల్లో ఉద్యోగాలు, విద్య, వైద్య సేవలు తదితర అవసరాల కోసం ప్రజలు ఎక్కువగా బస్ సర్వీసులను వినియోగిస్తున్న నేపథ్యంలో బస్ స్టాప్‌లు, వేచి చూసే ప్రాంతాల్లో రోజువారీగా భారీ రద్దీ నెలకొంటోందన్నారు. ముఖ్యంగా పీక్ అవర్స్ సమయంలో ప్రయాణికులు ఎండలో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం, భద్రత, ప్రయాణ సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మిస్టింగ్ బస్ స్టాప్‌లను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు మిస్టింగ్ వ్యవస్థలు సమర్థవంతమైన పరిష్కారంగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధిక పీడన నాజిల్స్ ద్వారా విడుదలయ్యే సూక్ష్మ నీటి బిందువులు గాలిలో ఆవిరైపోతూ పరిసర ప్రాంత ఉష్ణోగ్రతను సుమారు 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గించగలవని ఆయన సూచించారు. ఈ మిస్టింగ్ వ్యవస్థల ప్రధాన ఉద్దేశ్యం బస్ స్టాప్ పరిసర ప్రాంతంలో తాత్కాలికంగా చల్లని వాతావరణాన్ని సృష్టించి ప్రయాణికులకు సౌకర్యవంతమైన అనుభూతిని కల్పించడమేనని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, నాయకులు బిన్నీ లక్ష్మణ్, తోట పవన్, మనోహర్, అధికారులు ఉద్యవన అధికారి రమేష్, జుజు రవి కుమార్, డీ ఈ రాజ్ కుమార్, ఏ ఈ హరి, తదితర ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటడమే లక్ష్యం

**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



**వనపర్తి ప్రతినిధి, మే 21(నినాదం):** వన మహోత్సవంలో భాగంగా 2026 సంవత్సరంలో వనపర్తి జిల్లాలో 20,60,900 మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని, వచ్చే వర్షాకాలంలో లక్ష్యం మేరకు మొక్కలు నాటి జిల్లాలో అటవీ శాతం పెంచాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. ఖీమ్యా నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో 2026 సంవత్సరపు వన మహోత్సవ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో 20,60,900 మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. వన మహోత్సవం లక్షం సాధించేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలకు లక్ష్యాలను నిర్దేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు వారికి ఇచ్చిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు నర్సరీ లలో ఎత్తైన మొక్కలు అందుబాటులో ఉంచాలని సూచించారు. జూన్ మాసంలో రెండు వర్షాలు పడిన వెంటనే మొక్కలు నాటడం ప్రారంభించి మాసం చివరి వరకు పూర్తి చేయాలన్నారు. త్వరగా మొక్కలు నాటే ప్రక్రియ పూర్తిచేస్తే సంవత్సరం మొత్తం పడే వర్షాల వల్ల బాగా ఎదుగుదల ఉంటుందని చెప్పారు. ఎవెన్యూ ప్లాంటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పండ్ల మొక్కలు, ఈత, మునగ వంటి మొక్కలు అధికంగా నాటాలని సూచించారు. నాటిన మొక్కలకు జియో టాగింగ్ చేయాలని ఆదేశించారు. 2027 సంవత్సరానికి అవసరమైన మొక్కలు ఇప్పటి నుంచే నర్సరీల్లో మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డి ఆర్ డి ఓ పిడి ఉమాదేవి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమ మట్టి రవాణా

**పర్మిషన్ కొంత... తవ్వేది కొండంత**

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇరిగేషన్ అధికారులు**



**డోర్నకల్ /మరిపెడ, మే 21(నినాదం):** వ్యవసాయ భూములకు అవసరమైన చెరువు మట్టిని రైతులు ఉపయోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. దీన్ని ఆసరాగా చేసుకొని జనగామ జిల్లా నుండి ఇక్కడికి వచ్చి పర్మిషన్ తీసుకున్నానని ఓ కాంట్రాక్టర్ మరిపెడ మండల పరిధిలోగల గుండెపుడి గ్రామ చెరువులో ఇరిగేషన్ శాఖ అధికారుల అండదండలతో అక్రమ మట్టి దందాకు తెరలేపారు. పదుల సంఖ్యలో టిప్పర్లు పెట్టి, ఎక్స్ లెటర్ సహాయంతో చెరువులో నుంచి మట్టిని అక్రమంగా రాత్రి, పగలు తేడా లేకుండా కొనసాగిస్తున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. మరిపెడ మండలంలోని అన్ని చెరువుల నుండి ట్రి ప్పర్ల ద్వారా ఇటుక బట్టి వ్యాపారులకు చెరువు మట్టి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయంపై మైనింగ్ అధికారులు ఏమి తెలియ నట్టు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

**పర్మిషన్ పేరుతో దందా**

మరిపెడ మండలంలోని గుండెపుడి చెరువులో మట్టి తవ్వకాలు చేపట్టే విషయంలో ఆసక్తికరమైన సంఘటన నెలకొంది. చెరువు మట్టిని రైతులకు మాత్రమే తరలించే విధంగా పర్మిషన్ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ జనగామ జిల్లా నుండి కాంట్రాక్టర్ అని చెప్పి పర్మిషన్ తీసుకుంది కొంత... భారీస్థాయిలో ఇటుక బట్టి వ్యాపారస్తులకు మట్టిని తరలించి దందాను కొనసాగిస్తున్నారు. ఇరిగేషన్ అధికారులకు తెలియజేసిన సదరు కాంట్రాక్టర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

## గాంధీ కుటుంబం ప్రజల శ్రేయస్సుకు జీవితం అంకితం

**• రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, మే 21 (నినాదం):** రాజీవ్ గాంధీ కుటుంబమంతా ప్రజల శ్రేయస్సు కోసం పాటు పడుతూ వారి జీవితాలను ప్రజలకు అంకితం చేశారని వనపర్తి డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి అన్నారు. గురువారం దివంగత భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఆయన విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాణానికి బాటలు వేసిన రాజీవ్ గాంధీ సాంకేతికత, టెలికాం, విద్యా రంగాల్లో సంస్కరణలతో దేశాభివృద్ధికి పునాది వేశారన్నారు. అలాగే 1984లో భారత ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక రంగ అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇచ్చారు. కంప్యూటర్ రంగం, టెలికమ్యూనికేషన్ వ్యవస్థల విస్తరణకు బాటలు వేసి సమాచార సాంకేతిక విప్లవానికి పునాది వేశారన్నారు. గ్రామీణ ప్రాంతాలకు సైతం టెలిఫోన్ సేవలు విస్తరించే దిశగా చర్యలు చేపట్టారని చెప్పారు. విద్యా రంగంలో నూతన వరవడితో విద్యా విధానాన్ని అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేశారని, గ్రామీణ విద్యాభివృద్ధి కోసం నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని ఆయన గుర్తు చేశారు. యువతకు అవకాశాలు పెంచే దిశగా అనేక విధాన నిర్ణయాలు తీసుకున్నారని, దేశ పరిపాలనలో వికేంద్రీకరణకు ప్రాధాన్యత ఇస్తూ స్థానిక సంస్థలకు అధిక అధికారాలు కల్పించాలనే దిశగా ఆలోచనలు తీసుకువచ్చారని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు చేపట్టారని, ఓటు హక్కు వయోపరిమితిని 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి రాజ్యాంగ సవరణకు ఆయన కృషి చేశారన్నారు. దీంతో యువత రాజకీయ ప్రక్రియలో మరింత భాగస్వామ్యం అయ్యే అవకాశం లభించిందని అన్నారు. దేశాన్ని ఆధునిక భారతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేసిన రాజీవ్ గాంధీ సేవలు, దేశ అభివృద్ధికి ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు కీలక మలుపుగా నిలిచాయని చెప్పారు. సాంకేతికతను గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లి దేశ అభివృద్ధిని వేగవంతం చేయాలన్న రాజీవ్ గాంధీ ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం యువత అభివృద్ధి, డిజిటల్ పురోగతి, క్రీడలు, ఉపాధి అవకాశాల కల్పనకు కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, జిల్లా కార్యవర్గ సభ్యులు జనార్దన్ సాగర్, గంధం శరవంద, కోళ్ల వెంకటేష్, పలువురు కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పాండు సాగర్, యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్ ప్రతినిధి, మే21 (నినాదం):** నేటి నుండి జిల్లా స్థాయి "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమ నిర్వహణపై, కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేపటి రోజున కలెక్టరేట్లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులు అందరినీ ఆహ్వానించాలని పేర్కొన్నారు. సరిపడిన సీటింగ్ ఏర్పాటు చేయాలని వివరించారు. కార్యక్రమానికి హాజరైన వారికి ఎప్పటికప్పుడు త్రాగునీరు అందిస్తూ ఉండాలని అన్నారు. 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను వివరిస్తూనే, రాబోయే రోజుల్లో చేయబోయే పనుల గురించి వివరాలను తెలియజేయాలని చెప్పారు. వివిధ పథకాలు జిల్లా ప్రజలకు పొందిన లబ్ధి వివరాలను వివరించాలన్నారు. అనంతరం రేపటి కార్యక్రమానికి సంబంధించి కలెక్టరేట్లో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఆర్డీఓ విజయలక్ష్మి, సిపిఓ జీవరత్నం, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, విద్యాశాఖ అధికారి భోజన్న, పౌర సరఫరాల అధికారి రాజేందర్, డిడబ్ల్యూఓ వినూత్న, వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు రాజకీయ పార్టీల సహకారం అవసరం

**అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 21(నినాదం) :** జిల్లాలో జూన్ 25 నుంచి ప్రారంభమ య్యే ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ కోరారు. గురువారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ జూన్ 25 నుంచి జూలై 24 వరకు కొనసాగుతుందని తెలిపారు. భూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటరు ఫారాలు పంపిణీ చేసి తిరిగి సేకరిస్తారని చెప్పారు. ఈ ప్రక్రియలో భూత్ లెవల్ ఏజెంట్లు అధికారులు కు సమన్వయంతో సహకరించాలని సూచించారు. జూన్ 15 నుంచి 24 వరకు భూత్ స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగేలా రాజకీయ పార్టీలు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు జమీల్, నాయబ్ తహశీల్దార్ శ్యాంలాల్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రత కోసం ప్రతి ఒక్కరు"

# ఎస్ఐఆర్‌కు సహకరించాలి

**ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**



**నిర్మల్ ప్రతినిధి/భైంసా, మే 21 (నినాదం):** దేశ సమగ్రత కోసం ప్రతి ఒక్కరు సర్ ప్రక్రియ కు సహకరించాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. గురువారం భైంసాలోని హరియాలి ఫంక్షన్ హాల్ లో సమగ్ర ఓటర్ జాబితా సవరణపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ఎన్నికల కమిషన్ సర్ పేరిట చేపట్టే సవరణలో తమ ఓటర్ హక్కును ప్రతి ఒక్కరు సరి చూసుకోవాలన్నారు. బోగస్ ఓట్లను తొలగించేందుకు చేపట్టె జాబితా సవరణపై అవగాహన కలిగి ఉండి, ఓటర్ జాబితా గా పకడ్బందీగా ఉండేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. 2002 సంవత్సరం ఓటర్ జాబితాను ప్రామాణికంగా తీసుకొని చోరబాటు దారుల ఓటర్లను ఓటర్ నమోదు సర్ ప్రక్రియ లో భాగంగా తొలగిస్తారన్నారు. ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును ఒకే చోట కలిగి ఉండేలా కేంద్ర ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టనుందని, ఈ పద్ధతి పూర్తయితే బోగస్ ఓటర్లకు ఆస్కారం ఉండదన్నారు. ప్రపంచంలోనే అత్యంత గౌరవప్రదమైన ప్రజాస్వామ్య దేశం భారతదేశమని, ఇలాంటి తరుణంలో సర్ ద్వారా ఓటర్ జాబితా సవరణకు పూనుకోవడం శుభ పరిణామం అన్నారు. కార్యక్రమనికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర సర్ ఇంచార్జి జయశ్రీ హాజరై అవగాహన కల్పించారు.. కార్యక్రమం సీనియర్ బిజెపి నాయకులు రావుల రామనాథ్ , ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రముఖులు, పాల్గొన్నారు..

## టీ.ఆర్.ఎస్ జెండా పండుగకు పెద్దపల్లి ఇన్‌చార్జ్‌గా

# సలేంద్ర కొమురయ్య నియామకం



**పెద్దపల్లి రూరల్, మే21 (నినాదం):** కల్వకుంట్ల కవిత నాయకత్వంలోని తెలంగాణ రక్షణ సేన టీ.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న, జెండా పండుగ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్‌గా సలేంద్ర కొమురయ్య యాదవ్‌ను నియమించారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర నాయ కత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ నెల 20వ తేదీ నుంచి వచ్చే నెల వరకు రాష్ట్రంలోని 33 జిల్లాలు,119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీ.ఆర్.ఎస్ జెండా పండుగ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించను న్నాయి. కార్యక్రమం విజయవంతం కోసం జిల్లా, నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రత్యేక దృష్టి సారించారు. పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించినందుకు సలేంద్ర కొమురయ్య యాదవ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన పార్టీ జెండా ఎగరవేసి, ఉద్యమకారులు, పార్టీ నాయకులతో సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ,జెండా పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని సలేంద్ర కొమురయ్య యాదవ్ స్పష్టం చేశారు.

# రైతులు శాస్త్రీయ పద్ధతుల అవలంబనలో ముందుండాలి

**అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తిరుపతి**



**ధర్మారం, మే21 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక" లో భాగంగా, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం& వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమశీ ఈరోజు మండలంలోని చామనపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది.

**శాస్త్రీయ పద్ధతులతో అధిక లాభాలు..**

ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ,ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించడమేనని తెలిపారు. రైతులు యూరియా మరియు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, పంట వైవిధ్యీకరణ పాటించాలని కోరారు,మార్కెట్‌లో అధిక గిరాకీ ఉన్న పంటలను సాగు చేయడం ద్వారానే అధిక లాభాలు గడించవచ్చని ఆయన సూచించారు. సేంద్రియ సాగు విధానం పాటించాలని అదేవిధంగా తోలకరి జల్లులతో పచ్చి రొట్ట ఎరువులను వేసుకొని రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని, మోతాదుకు మించి ఎరువులను వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటున్న దని తెలిపారు. రైతు సోదరులు విశ్వ విద్యాలయం వారు సిఫార్సు చేసిన సన్న రకాలను సాగు చేసి ప్రభుత్వం ఇచ్చే బోనస్ ను పొందాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ. సతీష్ మాట్లాడుతూ సేంద్రియ సాగు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ వంటి పంటలు వాటి సాగు వల్ల కలిగే లాభాలు, ప్రభుత్వ సబ్సిడీ వివరాలు తెలియజేశారు. గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగ రాజు మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వాడ కాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులు వాడాలని, ఇటువంటి మంచి కార్యక్రమం రైతుల కోసం నిర్వహిస్తునందుకు ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల కళాశాల శాస్త్రవేత్తలు డా.తిరుపతి, సతీష్(వ్యవసాయ విస్తరణ అధికా రులు)గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి మహేంద్ర గ్రామ పెద్దలు , రైతులు ఇతర గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం..!

**పెద్దపల్లి డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా తూము రవీందర్ పటేల్**

**అంతర్గాం తహసీల్దార్‌గా విశేష సేవలు...**

**ఇప్పుడు పెద్దపల్లిలో కొత్త బాధ్యతలు**



**గోదావరిఖని, మే21 (నినాదం) :** అంతర్గాం మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన తూము రవీందర్ పటేల్‌కు ప్రభుత్వం పదోన్నతితో పాటు కీలక బదిలీ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనను పెద్దపల్లి డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (డి ఏ ఓ)గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో తూము రవీందర్ పటేల్ పెద్దపల్లి కార్యాలయంలో నూతన బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక గుర్తింపు, అంతర్గాం మండలంలో పనిచేసిన కాలంలో భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, ప్రజా వినతుల పరిష్కారంలో రవీందర్ పటేల్ ప్రత్యేక గుర్తింపు పొందారు. పారదర్శక పాలన, వేగవంతమైన సేవలతో ప్రజలకు చేరువైన అధికారిగా పేరు సంపాదించారు. కొత్త బాధ్యతల్లోనూ సమర్థవంతమైన సేవలు అందిస్తానన్న రవీందర్ పటేల్. పెద్దపల్లి డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా ప్రజలకు మరింత మెరుగైన పరిపాలన అందించే దిశగా కృషి చేస్తానని తూము రవీందర్ పటేల్ పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణే లక్ష్యం : ఎస్సై ప్రశాంత్



**మంచిర్యాల, మే21 (నినాదం):** యువత మాదకద్రవ్యాల ప్రభావానికి గురికాకుండా నియంత్రించడమే తమ లక్ష్యం అని నస్పూర్ ఎస్సై ప్రశాంత్ పేర్కొన్నారు. గంజాయి,మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రజల్లో అవగాహన పెంపు లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నార్కోటిక్ డాగ్ స్క్వాడ్,యాంటీ నార్కోటిక్స్ వింగ్, మంచిర్యాల సీసీసీ నస్పూర్ పోలీసుల సమన్వయంతో ఎస్సై ప్రశాంత్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సీసీసీ నస్పూర్ కార్నర్,ఆటో స్టాండ్ పరిసరాలు,సమీప హోటళ్లు,పాన్ షాపులు మరియు ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో చేపట్టారు. తనిఖీల సందర్భంగా ఆటో స్టాండ్ వద్ద ఉన్న వ్యక్తులు, ప్రయాణికుల సామాన్లు,హోటళ్ల పరిసరాలు,పాన్ షాపులు మరియు అనుమానాస్పద ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.మాదక ద్రవ్యాల అక్రమ రవాణా,వినియోగం మరియు నిల్వలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్సై తెలిపారు. ప్రజలకు గంజాయి, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.యువత మత్తు పదారాథలకు దూరంగా ఉండాలని, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని ఎస్సై పేర్కొన్నారు.

# పట్టణంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్**



**మంథని, మే21 (నినాదం):** మంథని మున్సిపల్ పరిధిలోని పలువార్డుల్లో నీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ తెలిపారు. గురువారం మంథని మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో గాంధీ చౌక్ గణేష్ ఉత్సవ సమితి వద్ద ఏర్పాటు చేసిన బోర్వెల్ ను మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహిందర్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని వార్డుల్లో నూతనంగా బోర్వెల్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రజలు నీటి సమస్యను అధిగమించే విధంగా మునిసిపల్ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని ప్రజలు తమ ప్రాంతంలో ఉన్న నీటి సమస్యను మున్సిపల్ పాలకవర్గం దృష్టికి తీసుకురావాలని కోరారు. వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రధాన ప్రాంతాల్లో చలివేంద్రాలను, మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పట్ట ణంలోని ప్రధాన వ్యాపార కూడలికైన గాంధీ చౌక్ ప్రాంతాన్ని ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన వాగ్దానం మేరకు సుందరీ కరణ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని దీనికోసం ప్రణాళికలను తయారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ను గాంధీ చౌక్ గణేష్ ఉత్సవ సమితి పక్షాన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు కోమురోజు చంద్రమోహన్, సలహాదారుడు కొమురోజు మారుతి, సభ్యులు కొమ్ము రోజు శ్రీనివాస్, సిరిపురం రమేష్, గుడిమల్ల కుమార్, ఓల్లల అశోక్, కొమురోజు మధుకర్,లింగం నారాయణ, కొమురోజు సుమన్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ తోట రాజలింగం, కాంగ్రెస్ నాయకుడు జంబోజు సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకుడు గోటి కార్ కిషన్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



**మంచిర్యాల, మే 21 (నినాదం):** సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ అరికట్టవచ్చునని నస్పూర్ ఎస్సై ప్రశాంత్, మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ మధుకర్ పేర్కొన్నారు. గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33 వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ కాలనీ వాసుల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినంద నీయం అని పేర్కొన్నారు. ప్రతి కాలనీలో సిసి కెమెరా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎంబాడీ కుమార స్వామి, కార్పొరేటర్లు ఇరగదిండ్ల రవి, కొండ్ర రాజేశ్వరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# సుల్తానాబాద్‌లో యూత్ అండ్ స్పోర్ట్స్ విత్ కార్యక్రమం



**సుల్తానాబాద్, మే 21(నినాదం):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా యూత్ అండ్ స్పోర్ట్స్ వీక్ కా ర్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మాజీ జ డ్పీటీసీ, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఐల రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై బహుమతు లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, ప్రకాష్ రావు, స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతి, కౌన్సిలర్ లు శ్రావణి –రాకేష్, శోభ –శ్రీనివాస్, పెద్దపల్లి పేట సెక్రటరీ దాసరి రమేష్,ఖేలో ఇండి యా కోకో కోచ్ గెల్లు మధుకర్, వ్యాయామ ఉపా ధ్యాయులు ప్రణయ్, వెంకటేష్, కుమార్, అజ్జు, దుర్గాప్రసాద్ వాకర్స్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులు ఐరిస్ రికగ్నేషన్ తప్పనిసరి చేసుకోవాలి

**మే 25 చివరి తేదీ**

**మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**

**ఈ అవకాశాన్ని పెన్షన్ దారులు సద్వినియోగం చేసుకోవాలి**





**సుల్తానాబాద్, మే21 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ జాబితా ప్రక్షా ళన లో భాగంగాసుల్తానాబాద్మున్సిపల్ కేంద్రంలో పెన్షనర్లకు ప్రత్యేక ధ్రువీకరణ డ్రైవ్ నిర్వహిస్తున్నా మని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ తె లియజేశారు. పెన్షనర్లు తప్పనిసరిగా ఐరిస్ రికగ్నే షన్ చేయించు కోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేయూత పథకం కిందసామాజిక భద్రత పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారుల కు ఐరిస్ రికగ్నేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్ర భుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు ను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించినట్టు వెల్లడించారు. వీరు ఇప్పటివరకు 50 శాతం పెన్షన్ దారు లకు ధ్రువీకరణ జరిగిందని అన్నారు. దీంతో నిజ మైన లబ్ధిదారులను గుర్తించి, మరణించిన వారి పేర్లు పెన్షన్ జాబితా నుండితొలగించి, వారి స్థానం లో అర్హులైన కొత్త లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అ న్నారు. పెన్షన్ దారులు తప్పనిసరిగా వెరిఫికేషన్ ఆఫీసర్లను సంప్రదించి ఐరిస్ రికగ్నేషన్ చేయించు కోవాలని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని పెన్ష న్ సజావుగా కొనసాగించు కోవాలని అన్నారు.

# జీఎం సార్.. మరమ్మతులు చేసేదెప్పుడో

## చిన్నారులకు ఆహ్లాదం కరువు?




**మంచిర్యాల, మే 21(నినాదం):** సింగరేణి యాజ మాన్యం కార్మికులు, వారి కుటుంబాల ఆహ్లాదం కోసం శ్రీరాం పూర్ లో ప్రగతి మైదానంలో నవజీవన్ పార్క్ ఏర్పాటు చేశారు. అందులో చిన్నారులు ఆడుకునేందుకు జారుడు బండ, బస్టాప్ ఊయల తదితర పరికరాలు ఏర్పాటు చేశారు. చిన్నారుల ఆట పరికరాలు మూలన పడ్డాయి. ఆట వస్తువులకు మరమ్మతులు. రంగులు వేయడం, తుప్పు పట్టిన వాటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ సింగరేణి అధికారుల నిర్లక్ష్యంతో అవి అలాగే మిగిలిపోయాయి. రోజూ చిన్నా రులు ఆడుకునేందుకు ఇబ్బందిగా ఉంది. పార్క్ ఏర్పాటు చేసిన వాటిలో కొన్ని పరికరాలు మూలకు చేరడంతో పిల్లలు నిరాశతో వెను తిరుగుతూ ఉన్నారు. బస్టాప్ ఊయల విరగడంతో చిన్నారులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే అది నిరుపయోగంగా అక్కడే ఉంటే ఆడుకుంటున్న చిన్నారులకు ప్రమాదం పొంచి ఉంది. సెలవుల రోజుల్లో చిన్నారులు అధిక సంఖ్యలో వస్తున్నారు. ఈ నేప థ్యంలో త్వరగా మరమ్మతులు చేయించాల్సిన అవసరం ఉంది. నిర్వహణ తీరు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఆట పరికరాలు కని పించని పరిస్థితి రానుంది. వేసవి సెలవులు దగ్గర పడుతుండటంతో ఇప్పటికైనా జీఎం సార్ స్పందించి పరికరాలకు మరమ్మత్తులు చేయాలని కార్మిక కుటుంబాలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాజీవ్ గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయం

**మంచిర్యాల, మే 21(నినాదం):** మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమని మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ మధుకర్ పేర్కొన్నారు. గురువారం మాజీ ప్రధాన మంత్రి భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సీసిసి కార్నర్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశం లో తీసుకువచ్చిన సంస్కరణలను, పేద,బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఆయన తీసుకువచ్చిన పథకాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు స్థానిక కార్పొరేటర్లు, నస్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నూకల రమేష్ గారు,అన్ని డివిజన్ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మహిళా,యువజన ,మైనార్టీ,రిటైర్మెంట్ కాంగ్రెస్ నాయకులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు



# చిన్నకల్వల రాజీవ్ రహదారిపై రోడ్డు ప్రమాదం

**బొలెరోను ఢీ కొని.. అతివేగంతో కొంత దూరం వెళ్లి బోల్తాపడ్డ లారీ ...**

**బొలెరో డ్రైవర్ కు తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు**



**సుల్తానాబాద్, మే 21(నినాదం):** సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల రాజీవ్ రహ దారిపై గురువారం తెల్ల వారుజామున రోడ్డు ప్ర మాదం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కరీంనగర్ నుంచి మంచిర్యాల కు మామిడి కాయల లోడుతో వెళ్తున్న బొలెరో వా హనాన్ని పత్తి గింజల లోడుతో ఆంధ్రా నుంచి హ ర్యానాకు వెళ్తున్న లారీ వేగంగా వెనుక నుంచి బ లంగా ఢీ కొట్టింది. ఈ క్రమంలో బొలెరో వాహనం డివైడర్ పై నుంచి కరీంనగర్ వైపు వెళ్లే రాజీవ్ ర హదారిపై దూసుకెళ్లి బోల్తా పడింది. వెనుక నుంచి వస్తున్న లారీ కూడా అదుపుతప్పి డివైడర్ పైనుం చి అతివేగంతో కొంత దూరం వెళ్లి బోల్తా పడింది. కాగా, బొలెరోలో ఉన్న డ్రైవర్ కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు అంబులెన్స్ లో సుల్తానా బాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘ టన స్థలానికి పోలీసులు చేరుకొని, ట్రాఫిక్ కు అం తరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ట్లు ఎస్ఐ చంద్రకుమార్ పేర్కొన్నారు.

# పొలిటికల్ బడులు



**ఇంటిగ్రేటెడ్ స్కూల్ అనగానేమి?**
**దృష్టి అంతా 200 కోట్ల మీదనే..!**
**స్థలం లేకుండానే టెండర్ ఓకే అయిందట**
**కేంద్రీయ విద్యాలయంపై రాజకీయ రచ్చ**

**జగిత్యాల ప్రతినిధి, మే21 (నినాదం) :** ఎవరి పెళ్లి పీటాకులైతే ఏంటి.. మన పప్పుచారు భోజనం మనకు ఉంటే చాలు... అనే విధంగా జగిత్యాల జిల్లాలో విద్యార్థులు చదువుకునే బడులపై రాజకీయ రచ్చ నడుస్తుంది. ఎమ్మెల్యేకు కాంట్రాక్టర్ యావ.. ఇంటిగ్రేటెడ్ స్కూల్ అంటే అర్థం తెలవని ఎమ్మెల్యే స్థలం కేటాయించక ముందే టెండర్ ఓకే అయిందని ప్రచారం చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి జగిత్యాల జిల్లా కేంద్రానికి తీసుకువచ్చిన కేంద్రీయ విద్యాలయం రాజకీయ రంగు పులుముకుంది. ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఎంపీ అరవింద్ కు మధ్య కేంద్రీయ విద్యాలయ స్థల వివాదం ముదిరింది. కేంద్రీయ విద్యాలయ నిబంధనల ప్రకారం 5 ఎకరాల కంటే ఎక్కువగా స్థలము ఉంటేనే కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి ఆమోదం లభిస్తుంది. విద్యాలయం పై ఆసక్తి లేని ఎమ్మెల్యే పీఠముడివేసి రెండెకరాల స్థలం కేటాయించి జీవో విడుదల చేయించారు. స్పందించిన ఎంపీ అరవింద్ పత్రికా సమావేశం పెట్టి ఆ జీవోను చింపి పారేశారు. పైగా ఎమ్మెల్యే పై ఆవేశంతో నిన్ను రాజకీయంగా వివస్త్రం చేసేదాకా నిద్రపోను అని శపథం చేశారు. చలిగల్ ప్రాంతంలో 60 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది ఒక్కో నియోజకవర్గానికి రూ 200 కోట్ల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ కట్టిస్తుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేకు కాంట్రాక్టులు,కట్టడాలన్న బహుప్రీతి. జగిత్యాల నియోజకవర్గం లో దాదాపు 100 కోట్ల పనులు ఎమ్మెల్యే బినామీ గౌరీ శంకర్ కన్స్ట్రక్షన్స్ అనే సంస్థ టూత్ పాలిష్ పనులు చేసిన ప్రశ్నించే అధికారి లేరనే విమర్శలు ఉన్నాయి.తాజాగా జగిత్యాల నియోజకవర్గం లో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆగ మేఘాల మీద స్థలం కేటాయించి తనకు అనుకూలమైన కాంట్రాక్టర్లకు టెండర్ దక్కే విధంగా పావులు కదుపుతున్నారని తీవ్రమైన చర్చ నడుస్తుంది. ఇంటిగ్రేటెడ్ స్కూల్ అంటే ఇంతవరకు ఒక స్పష్టమైన విధి విధానాలను అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ చెప్పడం లేదు. ఈ మధ్యనే మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్ పై స్పష్టత ఇవ్వాలని పత్రికా సమావేశం పెట్టి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 119 నియోజకవర్గాలు 119 ఇంటిగ్రేటెడ్ స్కూల్లో నిర్మాణం ఒక్కో స్కూల్ ఖరీదు 200 కోట్లు అంటే వ్యవసాయానికి రైతులకు పెన్షనర్లకు డబ్బులు లేని ప్రభుత్వం నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే చెప్పుకుంటూ వచ్చారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్లో నిర్మాణం కోసం ఈ భారీ మొత్తాన్ని ఎలా ఖర్చు చేస్తారు డబ్బులు ఎక్కడివి అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇంటిగ్రేటెడ్ స్కూల్ అంటే గతంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టళ్లు గురుకుల విద్యాలయాలన్నీ కలిపి ఇంటిగ్రేటెడ్ స్కూల్ గా ఏర్పాటు చేస్తారా లేక అదనంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణం జరుగుతుందనేది ఇప్పటికీ అర్థం కాని స్పష్టత లేని ప్రశ్న. జగిత్యాల జిల్లాలో దాదాపు 300కు పైగా సంక్షేమ హాస్టళ్లు గురుకుల విద్యాలయాలు నెలకొల్పి కొన్ని పక్కాభవనాలు మరికొన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. వీటన్నింటికీ మంగళం పాడి ఇంటిగ్రేటెడ్ స్కూల్ కిందికి తీసుకొస్తారనే ప్రచారం కూడా జరుగుతుంది. ఇంటిగ్రేటెడ్ స్కూల్లో నిర్మాణంలో స్థల కేటాయింపులో ఉన్న శ్రద్ధ స్కూల్ విధివిధానాలను ప్రకటించకపోవడం పట్ల గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. జగిత్యాల నియోజకవర్గం లో కేంద్రీయ విద్యాలయం ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థల కేటాయింపు విషయంలో మూడు స్తంభాలాట నడుస్తుంది. మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎంపీ అరవింద్ ధర్మపురి ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ల మధ్య ఈ స్థల వివాదం కొనసాగుతుంది. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ టి ఆర్ నగర్ లో నెలకొల్పాలని లేదా అంతర్గంలో తన భూములకు దగ్గరలో కేంద్రీయ విద్యాలయం నెలకొల్పాలని చూస్తున్నారని ఎంపీ అరవింద్ ధర్మపురి తీవ్ర ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి కేంద్రీయ విద్యాలయం నెలకొల్పడం మూలంగా ఉద్యోగుల పిల్లలతో పాటు సామాన్య కుటుంబాల పిల్లల కూడా మేలు జరుగుతుందన్నారు. అలాగే జగిత్యాల నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం స్థలం కేటాయింపు, భవన నిర్మాణం పై అత్యంత సిద్ధ చూపిస్తున్నారు. 200 కోట్లతో భవనం నిర్మాణం తన దగ్గరి కాంట్రాక్టర్లకు టెండర్ దక్కించుకునే కార్యక్రమంలో ఎమ్మెల్యే తల మునకలు అవుతున్నారని విమర్శిం చారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రయోజనా లను పట్టించు కొని ఎమ్మెల్యే కేవలం నిర్మాణాలు అభివృద్ధి అంటూ ప్రజాసేవ పక్కన పెట్టి కాంట్రాక్టు పనులు చేసుకోవడంలో నిమగ్నమయ్యారని ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు.

## పాపం మంత్రి..!

ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయా స్థల కేటాయింపులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జోక్యం కనుమరుగయింది. రాష్ట్ర మంత్రిగా ఉన్న జిల్లాలో ఆయన జోక్యం రోజు రోజు తగ్గుతూ వస్తుంది. ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ప్రభుత్వ పెద్దలు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో మంత్రి ని కూడా డామినేట్ చేసే స్థాయికి వచ్చారనే చర్చ నడుస్తుంది. వారానికి రెండు రోజులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోనూ ఎంపీ వేం నరేందర్ రెడ్డి వెంట దర్శనమి స్తున్నారని ప్రచారం నడుస్తుంది. నియోజకవర్గంలో తన ఇష్టానుసారంగా కొన్ని నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించడం మూలంగా ప్రజల్లోనూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మంత్రి తల దూర్చడం మనకెందుకులే అన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ధాన్యం సేకరణలోను మంత్రి జిల్లా వ్యాప్తంగా అధికారులను అప్రమత్తం చేసి ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూస్తుంటే ఎమ్మెల్యే కేవలం రిబ్బన్ కత్తిరింపులు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ఆగమేఘాల మీద వెళ్లి బిల్లులు తెచ్చుకోవడంలో బిజీ అయిపోయారు అనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. మంత్రి బడుగు బలహీన వర్గ సామాజిక వర్గానికి చెందినవారు కాబట్టి ఆయనకున్న ఏకైక బ్యాక్ బోన్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీ మారడంతో మంత్రి శ్రీధర్ బాబును నమ్ముకొని నియోజకవర్గానికి పరిమితమై పనిచేస్తున్నట్లు ప్రచారం నడుస్తుంది. జిల్లా కేంద్రానికి కూడా ఎమ్మెల్యే పిలిస్తేనే ప్రోటోకాల్ ప్రకారం వచ్చి పోతున్నారని చర్చ కూడా ఉంది

## కలెక్టర్ చేతుల మీదగా అక్రిడిటేషన్ అందజేత



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ చేతుల మీదగా టీజేఏ తరపున కమిటీ సభ్యునిగా నినాదం పత్రిక నుండి అక్రిడిటేషన్ అందుకోవడం జరిగింది.
నాగర్ కర్నూల్, మే 21 (నినాదం)

## నూతన మ్యూజియంను ప్రారంభించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల



**భూపాలపల్లి ప్రతినిధి, మే 21(నినాదం):** కాళేశ్వరంలో 1.20 కోట్ల వ్యయంతో నిర్మించబడిన నూతన మ్యూజియంను గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతితో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మ్యూజియంను పరిశీలించి, అందులో ఏర్పాటు చేసిన విభిన్న శిలా సంపదను ఆసక్తిగా వీక్షించారు. ఈ మ్యూజియం చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్మించబడినదని గవర్నర్ తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా యువత, విద్యార్థులు ఈ మ్యూజియంను సందర్శించి శిలా సంపదపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. శిలా సంపద మ్యూజియం ఏర్పాటు చేయడం పట్ల ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గవర్నర్ దంపతులకు జిల్లా యంత్రాంగం ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లాలో వడివడిగా ధాన్యం సేకరణ

**50 శాతం దాటిన కొనుగోళ్లు**
**2.5 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం తూకం**
**మిగిలింది 2.3 లక్షల మెట్రిక్ టన్నులు**
**ధాన్యం సేకరణలో జిల్లా ఆరో స్థానం**
**కొనుగోలు పూర్తయ్యే వరకు జిల్లాలోనే మంత్రి**







**జగిత్యాల ప్రతినిధి, మే21 (నినాదం) :** మంత్రిగారు నమస్తే... 20 రోజులు అవుతుంది కళ్ళముల వద్దు పోసి.. ఇంకెప్పుడు జోగిస్తావు.. కాలం నెత్తిమీదికి వస్తుంది..? సంచులు లేవు.. లారీ రాలేదు.. ఇంకా జోకుతలేరు.. జిల్లా నలుమూలల నుంచి రోజుకు 200 పైగా ఫోన్ కాల్స్ మంత్రి రిసీవ్ చేసుకోవాల్సిన పరిస్థితి. ఇంత తీవ్రంగా ఉన్న ధాన్యం సేకరణ ఇబ్బందుల నుంచి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, బిఎస్ లత సమన్వయంతో వ్యూహాత్మకంగా పనిచేసే సగం టార్గెట్ పూర్తి చేశారు. క్షేత్రస్థాయిని సిబ్బందిని అలర్ట్ చేసి 4.8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణలో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి మిల్లులకు పంపించారు. ఒకవైపు ఎండ మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో అసౌకర్యాలు వెంటాడిన ధాన్యం సేకరణను మరో వారం రోజుల్లో టార్గెట్ రీచ్ అవ్వడానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికార యంత్రాంగం సర్వశక్తులు ఒడ్డి పని చేస్తు న్నారు. జగిత్యాల జిల్లాలో ధాన్యం సేకరణ 50 శాతం దాటింది. 45 డిగ్రీల ఉష్ణోగ్రత అధికా రులను క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న హమాలీలు రైతులను తీవ్ర ఇబ్బందుల గురిచేస్తుంది. 4. 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణను అధికారులు టార్గెట్గా పెట్టుకున్నారు. నెల రోజులు ఆలస్యంగా ప్రారంభమైన ధాన్యం సేకరణ మంత్రి అడ్లూరికి కంటిమీద కునుకు లేకుండా చేశాయి. అధికారులు సిబ్బంది కొరత అనేక ఇబ్బందులతో మొదలైన ధాన్యం సేకరణ ఇప్పుడు పట్టాలెక్కింది. 4.8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాల్సి ఉండగా 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికారులు కల్లాల నుంచి తరలించారు. జిల్లాలో 436 కొనుగోలు కేంద్రాల ద్వారా 30534 మంది రైతులకు సంబంధించిన దాన్ని కొనుగోలు చేశారు రూ 587. 29 కోట్ల రూపాయల నగదును సంబంధిత రైతు ఖాతాల్లో జమ చేయడానికి జిల్లా అధికార యంత్రాంగం వివరాలు ఆన్లైన్లో పొందుపరుస్తుంది. రాష్ట్రం లోని 32 జిల్లాల్లో ప్రారంభమైన ధాన్యం సేక రణ మొదటి స్థానంలో నిజామాబాద్ జిల్లా ఉంది. ఆరు లక్షల మెట్రిక్ టండ్ల ధాన్యం సేకరణను టార్గెట్ పెట్టుకోగా ఇప్పటివరకు 5.9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. అలాగే రెండో స్థానంలో నల్గొండ జిల్లాలో 7.2 ధాన్యం సేకరణకు గాను 5.9 లక్షల మెట్రిక్ టన్ల ధాన్యాన్ని సేకరించారు. సూర్యాపేట జిల్లాలో 3.7 లక్షల మెట్రిక్ ధాన్యం సేకరణకు 2.8 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం సేకరించారు పెద్దపెల్లి జిల్లాలో 4.6 లక్షల మెట్రి టన్నుల ధాన్యం సేకరణ గాను రెండు పాయింట్ ఐదు లక్షల మెట్రిక్ టండ్ల ధాన్యాన్ని సేకరించారు ఆరవ స్థానంలో జగిత్యాల జిల్లా ధాన్యం సేకరణలో వడివడిగా అధికారులు పరుగులు పెట్టిస్తున్నారు. ధాన్యం తడవక ముందే సేకరణను ముగించాలని మంత్రి ఆదేశాల మేరకు అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రైతు లేనిదే రాష్ట్రం లేదని రైతులు ఇబ్బందుల్లో ఉంటే కలాల చుట్టూ తిరిగి పని చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధిగా నాపై ఎక్కువగా ఉందన్నారు. అధికారులను అప్రమత్తం చేసి ఇబ్బందులను తొలగిస్తూ దాన్యం సేకరణ వేగం పెంచి మరో 15 రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేసి రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేస్తామన్నారు. ఒకవేళ వర్షం పడి తడిసిపోయిన ధాన్యాన్ని కూడా సేకరించి రైతుల ఎకౌంట్లో డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకుంటామని ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కళ్ళల్లో పోసిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతు అధికారులు రాత్రింబవళ్లు పనిచేస్తున్నారు అన్నారు. ప్రతిపక్ష నాయకులు కొంతమంది గిట్టని వాళ్లు ప్రభుత్వానికి చెడు ఆపాదించడం కోసం రైతులను రెచ్చగొట్టి పబ్బం కడుక్కోవాలని చూస్తున్నారన్నారు..

# విద్యార్థులకు సమగ్ర విద్యాబోధన జరగాలి

**8వ తరగతి నుండే నీట్ ,ఎంసెట్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ చేయాలి**
**100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు అభినందనలు**
**ఫలితాలు తక్కువగా వచ్చిన ప్రిన్సిపాల్ లకు హెచ్చరిక**
**మహాత్మా జ్యోతిరావు పూలే ఫలితాలపై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**



**మేడ్చల్ కలెక్టరేట్, మే 21 ( నినాదం):** మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయాల పనితీరు పై మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను అభినందించారు. ఫలితాలు తక్కువగా వచ్చిన గురుకుల విద్యాసంస్థలు కారణాలు సమీక్షించు కోవాలని ఆయన సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం మంచి ఫలితాలు సాధించేలా పని చేయాలిని ఆయన అన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల లు వచ్చే విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండాలని ఆదిశగా అధ్యాపక బృందం పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువులతో పాటు ఆటలు , సాంస్కృతిక కార్యక్ర మాలు, సైన్స్, ఏఐ, తదితర అంశాలపై ఉన్నత స్థానాలకు ఎదిగేలా ప్రోత్సహిం చాలని ఆదేశించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలను అభిందించడం తో పాటు ఉత్తీర్ణత శాతం తక్కువగా వచ్చిన పాఠశాలల ప్రిన్సిపాల్ లను మంది లించారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు.గతంలో 327 స్కూల్ లలో 301 స్కూల్ లో ప్రైవేట్ భవనాల్లో ఉన్నాయని, ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం తో గురుకులాలు అద్భుతంగా పని చేస్తున్నాయనీ తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వం మీద విశ్వాసంతో ,అధ్యాపకుల విశ్వాసంతో తమ పిల్లలను గురుకులాలకు పంపిస్తున్నారనీ తల్లిదండ్రుల కన్నా ఎక్కువగా ఉపాధ్యాయులతోనే పిల్లలు సమయం ఇస్తారని తమ సొంత పిల్లల మాదిరి విద్యార్థులను చూసుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచైనా,చెడైనా అధ్యాపకులు దిక్సూచి అని తెలిపారు.2026-27 సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని బీసీ సంక్షేమ శాఖ గురుకులాలు మరింత సమర్థవంతంగా విజయాలు సాధించాలనీ ఆకాంక్షించారు. ఎంజేపీ గురుకులాలు అద్భుతంగా ఉండాలంటే అందరూ కలిసి సమిష్టి గా ఒక కుటుంబం లాగ పని చేయాలన్నారు. జిల్లాలో ఉన్న స్కూల్స్ వారిగా సమీక్ష లు చేస్తూ వంద శాతం ఫలితాలు వచ్చిన స్కూల్స్ అభినందిస్తూ.. తక్కువ ఫలితాలు వచ్చిన స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలనీ సూచించారు.అధ్యాపకులంతాఎంజేపీ కి బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేయాలనీ పేర్కొన్నారు.ఇతర రాష్ట్రాల వారు కూడా మన విద్యా విధానం వచ్చి ఇక్కడ అధ్యయనం చేసేలా సమర్థవంతంగా పనిచేయాలన్నారు. పదవ తరగతి 98.45 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సెక్రెటరీ సైదులు తో పాటు ప్రిన్సిపల్ లన అభినందించారు.500 పైన వచ్చిన మార్కులు 9788 మంది విద్యార్థులకు వచ్చాయనీ204 ఎంజేపీ గురుకులాలు 100 శాతం ఫలితాలు సాధించాయనీ సంతోషం వ్యక్తం చేశారు.65 స్కూల్స్ వెనుకబడి ఉన్నాయనీ ఆ స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలి . ప్రతి స్కూల్ లో ర్యాంకర్ల ఫోటో లతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలనీగ్రామాల్లో గురుకులాల్లో వచ్చిన మార్కులు ఫలితాలు విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు.ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 90.31 శాతం ,ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో 97.72 శాతం , ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం లో 85.80 శాతం, ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 95.81 శాతం పాస్ శాతం ఉందని 900 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 4183 మంది విద్యార్థులు ,980 మార్కులు పైన 496 మంది విద్యార్థులు సాధించారనీ ఇంటర్మీడియట్ లో తక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చిన గురుకులాలను హెచ్చరించారు.35 విద్యా సంస్థలు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాయనీ అభినందించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 8 విద్యా సంస్థలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు.ఎంజేపీ లో చదివిన పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు నేరుగా ఇంటర్మీడియట్ తరగతులకు అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.గురుకుల పాఠశాలల్లో అవసరమైన మౌళిక సదుపాయాలు ఇంకా ఏమి అవసరమని ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. ఇంటర్మీడియట్ లో వచ్చిన ఫలితాలు మాదిరి టీజీ ఎప్సెట్లో ర్యాంకులు రావాలన్నారు.ప్రతి గురుకుల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామన్నారు.8 వ తరగతి నుండే నీట్ ,ఎంసెట్ ,కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ చేయించాలన్నారు.జిల్లాలో గురుకుల పాఠశాలలు విజిట్ చేస్తాంమని పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ తప్పనిసరి చేసి ఎంజేపీ కి బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేయాలన్నారు.సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి, మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల సెక్రటరీ సైదులు, ఆర్సీవో లు ,ప్రిన్సిపల్ లు హాజరయ్యారు.

N NADAM CINEMA

## డ్రాగన్‌కు 64 మిలియన్ల వ్యూస్




పొరపాటున కూడా నా కలలోకి రావొద్దు' అంటూ రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్. ఆయన ప్రధాన పాత్రలో ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న చిత్రం 'డ్రాగన్' తారక్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి మొదటి అప్‌డేట్‌గా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 4 నిమిషాలు ఉన్న ఈ వీడియో సోషల్ మీడియాను షేక్ చేసింది. ఇప్పుడు రికార్డును కూడా నమోదు చేసింది. 24 గంటల్లో 'డ్రాగన్' గ్లింప్స్ 64 మిలియన్లకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకున్నట్లు టీమ్ తెలిపింది. ఇప్పటివరకూ ఇండియాలో ఏ సినిమా గ్లింప్స్‌నకు ఇన్ని వ్యూస్ రాలేదని వెల్లడించింది. ఇది ఆల్‌టైం రికార్డు అంటూ పోస్టర్ విడుదల చేసింది. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులో మరిన్ని రికార్డులు రావడం ఖాయమంటూ ఫ్యాన్స్ భావిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన గ్లింప్స్‌లో ఎన్టీఆర్ 'డ్రాగన్'గా రక్తపాతం సృష్టించే శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. విజువల్స్ ప్రత్యేకమైన కథా ప్రపంచాన్ని ఆవిష్కరించాయి. 'కె.జి.ఎఫ్' చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని అలరించిన దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్' తర్వాత తెరకెక్కిస్తున్న సినిమా ఇది. ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 11న ప్రేక్షకుల ముందుకురానుంది.

## మెగాస్టార్ చిరంజీవి హీరోగా 158వ చిత్రం

**క్లాప్ కొట్టిన తమ్ముడు పవన్ కళ్యాణ్**



మెగాస్టార్ చిరంజీవి హీరోగా 158వ చిత్రం గురువారం మొదలైంది. కె.ఎస్.రవీంద్ర (బాబీ కొల్లి) దర్శకత్వంలో కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై కె. నారాయణ నిర్మిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ క్లాప్ కొట్టారు. చిరంజీవి కుమార్తె సుస్మిత కెమెరా స్విచ్ఛాన్ చేశారు. దర్శకుడు వి.వి.వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు. అయితే ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆసక్తికర విషయాలు చోటు చేసుకున్నాయి. అన్నపూర్ణ స్టూడియోకు చిరంజీవి, తన సోదరుడు పవన్‌కల్యాణ్ ఒకే కారులో వచ్చారు. తదుపరి నాగబాబు జాయిన్ అయ్యారు. ముగ్గురు కలిసి ఒకే సోఫాలో కూర్చుని చక్కగా ముచ్చటించుకున్నారు. చిరంజీవి పక్కన ఉన్నంత సేపు పవన్ ఎంతో వినయంగా ఉన్నారు. ఈ దృశ్యాన్ని చూసి అభిమానులు సంబరపడిపోయారు. చాలాకాలం తర్వాత ముగ్గురు సోదరులను ఒకే వేదికపై చూడటం కనుల విందుగా ఉందంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే చిరంజీవి, పవన్ కల్యాణ్, రామ్‌చరణ్ ఫొటోలను చిత్రించిన పట్టు శాలువాతో చిరంజీవిని సన్మానించింది చిత్ర బృందం. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. పవన్‌కల్యాణ్‌కి భక్తుడైన బండ్ల గణెశ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బండ్లను చూడగానే పవన్ దగ్గరకు తీసుకుని భుజంపై చేయి వేసి మాట్లాడుతూ లోపలికి తీసుకెళ్లారు. ఆ కాసేపు బండ్ల మొహం హై వోల్టేజ్ బల్బ్‌లా వెలిగిపోయింది. ఎప్పటిలాగే వినయంగా చేతులు కట్టుకుని మాట్లాడారు బండ్ల గణెశ్. చిరంజీవి సైతం బండ్లను హత్తుకున్నారు.

## ఉప్పెనను మించిన ట్విస్ట్ ఉంటుంది




రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం 'పెద్ది'. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచారంలో భాగంగా బుచ్చిబాబు, రామ్ చరణ్ కార్ డ్రైవ్ చేస్తూ ఇంటర్వ్యూ నిర్వహించారు. 'మీకు ఇష్టమైన ఎపిసోడ్ ఏది?' అని దర్శకుడు అడగ్గా.. 'దిల్లీ ఎపిసోడ్ చాలా బాగుంటుంది. సినిమాలో నాకు ఇష్టమైన పార్ట్ అది. 'పెద్ది' మొత్తంలో ఎక్కువ మలుపులు ఉండేది ఆ ఎపిసోడ్‌లోనే కదా.. ఉప్పెనలో ట్విస్ట్ కంటే 100రెట్లు ఎక్కువ ఉంటుంది ఆ ఎపిసోడ్ అని చెప్పారు

## చిరుకు కూతురుగా అనస్వర



చిత్రపరిశ్రమలో ఎప్పుడు ఎవరిని అదృష్టం వరిస్తుందో చెప్పడం చాలా కష్టం. కొంతమందికి వరుస విజయాలు అందుకున్నా కొన్నిసార్లు ఛాన్స్ లు రావు. మరికొంతమందికి ఒక్క సినిమా చేసినా మెగా ఛాన్స్ వచ్చేస్తోంది. తాజాగా మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ రెండో కేటగిరిలో ఉందని చెప్పొచ్చు. చిన్న చిన్న పాత్రలు చేస్తూ కెరీర్ ను ప్రారంభించిన ఈ బ్యూటీ ప్రస్తుతం స్టార్ హీరోయిన్ గా కొనసాగుతోంది.ఛాంపియన్ సినిమాతో అనస్వర తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది. రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి మిక్స్ టాక్ ను అందుకుంది. సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినా అనస్వర న్యాచురల్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అమ్మడికి టాలీవుడ్ లో మంచి భవిష్యత్ ఉంటుందని జోస్యం కూడా చెప్పారు. ఇప్పుడు ఆ జోస్యం నిజమైంది. ఈ చిన్నది తన రెండో సినిమానే మెగాస్టార్ చిరంజీవితో చేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి- బాబీ కొల్లి కాంబోలో వస్తోన్న చిత్రం మెగా 158. కెవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రం తాజాగా పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. ఈ ప్రారంభోత్సవంలో పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం విశేషం. చిరంజీవిపై చిత్రీకరించిన ప్రారంభ సన్నివేశానికి పవన్ కళ్యాణ్ క్లాప్ కొట్టారు. ఇక ఈ చిత్రంలో అనస్వర ఒక కీలక పాత్రలో నటించబోతోంది. చిరుకు కూతురిగా ఆమె నటిస్తోందని తెలుస్తోంది. మెగాస్టార్ సినిమాలో ఒక చిన్న పాత్ర చేసినా అది ఈ తరం నటీనటులకు అచీవ్ మెంట్ అని చెప్పొచ్చు. ఎన్నోఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్లకు రాని మెగా ఛాన్స్ రెండో సినిమాకే ఈ మలయాళ బ్యూటీకి దక్కడం నిజంగా ఆమె అదృష్టమని నెటిజన్స్ అంటున్నారు. ఏది ఏమైనా అనస్వర నక్కతోక తొక్కింది అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at RAHNUMA-E-DECCAN PRESS, H.No.12-2-837/A/3, Asifnagar, Hyderabad., Telangana-500028 Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787